www.citytimesnews.com
# సిటీ టైమ్స్
తెలుగు దినపత్రిక
Hyderabad | Adilabad | Rangareddy | Nalgonda | Medak | Mahaboobnagar | Karimnagar | Warangal | Khammam | Nizamabad
సంపుటి - 25 | సంచిక - 515 | హైదరాబాద్ | ఆదివారం | తేదీ:30.11.2025 | పేజీలు 8 | వెల రూ.3 | epaper.citytimesdaily.com

## రేవంత్ సన్నిహితుడే సర్పంచిగా



7లో..

## ఐబొమ్మ పూర్తి పేరు ఏంటో తెలుసా..?

హైదరాబాద్, సిటీ టైమ్స్
ఐబొమ్మ , బప్పం వంటి ప్రముఖ సినీ పైరసీ వెబ్‌సైట్ల నిర్వాహకుడు ఇమ్మడి రవి రెండో విడత కస్టడీ విచారణ పూర్తయింది. మూడు రోజుల పాటు జరిగిన ఈ విచారణలో.. సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అనేక కీలక సమాచారాన్ని, సాంకేతిక వివరాలను సేకరించారు. 2లో..

## అమృత్ పథకం కింద వరంగల్‌కు రూ.874 కోట్లు

- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి
- అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్ష
- విమానాశ్రయ నిర్మాణ పనులు స్పీడప్
- ఏటీఆర్ విమానాలు నడపాలని భావిస్తున్నాం
- స్పందన బట్టి మరిన్ని సర్వీసులు

3లో..



వరంగల్, సిటీ టైమ్స్
కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి శనివారం వరంగల్‌లో పర్యటించారు. పలు అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. "వరంగల్ విమానాశ్రయం నిర్మాణ పనులు వేగవంతం చేయాలని నిర్ణయించాం. ఇక్కడి నుంచి ముందుగా ఏటీఆర్ విమానాలు నడపాలని భావిస్తున్నాం. ఆ తర్వాత పౌరుల స్పందన బట్టి మరిన్ని సర్వీసులు నడుపుతాం. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులు కూడా వేగంగా సాగుతున్నాయి. అమృత్ పథకం కింద వరంగల్ జిల్లాకు రూ.874 కోట్లు మంజూరయ్యాయి. కాజీపేట రైల్వేస్టేషన్ ఆధునికీకరణ పనులు త్వరగా పూర్తి చేయాలని చెప్పాం.

## రాజీవ్ గాంధీ పేరు తీస్తే తాట తీస్తాం



హైదరాబాద్, సిటీ టైమ్స్
ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. తెలంగాణ సాధనలో అమరవీరుల త్యాగాల కంటే కేసీఆర్ దీక్షను పెద్దది అని చెప్పుకోవడం సరైందా అని ప్రశ్నించారు. కేసీఆర్ చేసిన దీక్ష నిజంగా ఎలా జరిగిందో ప్రజలందరికీ తెలుసని, ఆ దీక్షను మహోన్నతంగా చూపించడానికి బీఆర్ఎస్ ప్రయత్నం చేయడం దారుణమని వ్యాఖ్యానించారు.

- 1200 మంది అమరవీరుల త్యాగాల
- ఎమ్మెల్సీ దయాకర్
- కంటే కేసీఆర్ దీక్ష ఎక్కువనా.?
- కేటీఆర్ కు అసహనం ఎందుకు.?
- బీఆర్ఎస్‌లో '420' నాయకులు మాత్రమే మిగిలారు

2లో..

## హైదరాబాద్‌కు తరలిరండి

### ఉజ్వల తెలంగాణలో భాగస్వాములు కండి

### తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్

- ప్రముఖులకు ఆహ్వానం పలికిన సీఎం రేవంత్
- డిసెంబర్ 8, 9వ తేదీల్లో నిర్వహణ
- భారత్ ఫ్యూచర్ సిటీలో సదస్సు ఏర్పాటు
- అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రభుత్వం
- దేశ విదేశాల నుంచి 3వేల మంది హాజరు
- బ్రిటన్ మాజీ ప్రధాని టోని బ్లెయిర్, ఆనంద్ మహీంద్రా హాజరు

2లో..



హైదరాబాద్, సిటీ టైమ్స్
తరలిరండి – ఉజ్వల తెలంగాణలో పాలుపంచుకోండి.." అన్న నినాదంతో ప్రజా ప్రభుత్వం నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు ప్రపంచంలో పేరొందిన ప్రముఖులు, పారిశ్రామిక వేత్తలు, టెక్నాలజీ రంగ నిపుణులు హాజరుకానున్నారు. డిసెంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాద్ భారత్ ఫ్యూచర్ సిటీ లో జరగనున్న ఈ సదస్సు నిర్వహణకు భారీ ఎత్తున ఏర్పాట్లు జరుగుతున్నాయి. హైదరాబాద్ చరిత్రలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఈ అంతర్జాతీయ సదస్సు నిర్వహించాలని నిర్ణయించిన ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి ప్రముఖులకు ఆహ్వానాలు పంపించారు. ఇందుకోసం దేశ విదేశాలకు చెందిన దాదాపు 3 వేల మంది ప్రముఖులకు ప్రభుత్వం ఆహ్వానిస్తోంది. బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లేయర్ , ట్రంప్ మీడియా అండ్ టెక్నాలజీ గ్రూప్ డైరెక్టర్ ఎరిక్ స్విడర్ , పారిశ్రామిక దిగ్గజం ఆనంద్ మహీంద్రా , యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ రాయల్ ఫ్యామిలీ సభ్యులు, వివిధ కంపెనీల అంతర్జాతీయ స్థాయి సీఈఓలు సదస్సుకు హాజరవుతున్నట్లు ఇప్పటికే సమాచారం పంపించారు.

## వాళ్లు మాయల పకీర్లు

- మన అమ్మ బతుకమ్మను తీసేసిన్రు
- కాంగ్రెస్ బొమ్మ పెట్టిండ్రని కేటీఆర్ ఫైర్
- తెలంగాణ తల్లి పెట్టే బాధ్యత మనందరిది
- కేసీఆర్ పోరాట స్ఫూర్తితో ముందుకెళ్దాం
- తెలంగాణ తల్లి చేతిలో బతుకమ్మ మాయం చేసిన్రు

2లో..




హైదరాబాద్, సిటీ టైమ్స్
తెలంగాణ తల్లి చేతిలో బతుకమ్మను మాయం చేసిండ్రు ఈ మాయల పకీర్లు. మన అమ్మను తీసేసి కాంగ్రెస్ బొమ్మను పెట్టిండ్రు ఇయాల. తెలంగాణ తల్లిని తీసి కాంగ్రెస్ తల్లిని ఇయాల సెక్రెటేరియట్ల పెట్టిండ్రు. తెలంగాణ తల్లి వద్దు అని సెక్రెటేరియట్ ముంగట రాహుల్‌గాంధీ తండ్రి బొమ్మను పెట్టిండ్రు. ఈ దీక్షా దివస్ సాక్షిగా ఒక ప్రతిజ్ఞ మనందరం చేయాలే. ఇయాల దీక్షా దివస్ సాక్షిగా, కేసీఆర్ పోరాట స్ఫూర్తిగా చెబుతున్నాతిరిగి అదే జాగల తెలంగాణ తల్లిని పెట్టే బాధ్య మనందరిది. బరాబర్ పెడుదం. తిరిగి ఆ తెలంగాణ తల్లి చేతిలో బతుకమ్మ పెట్టే బాద్యత మనందరిది

## ఇందిరమ్మ చీరల పంపిణీకి బ్రేక్

- స్థానిక ఎన్నికల కోడ్ కారణంగా
- తాత్కాలికంగా విరామం పడింది

2లో..



## మాది నరదిష్టి అయితే ఇక్కడ నీకు ఆస్తులెందుకు?

- డిప్యూటీ సీఎం పవన్ పై
- జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఫైర్
- హైదరాబాద్‌లో ఆస్తులున్నయ్ కదా
- అవన్నీ అమ్మేసుకుని విజయవాడ వెళ్లిపో

8లో..

జడ్చర్ల, సిటీ టైమ్స్
ఏపీ డిప్యూటీ సీఎం మీద పవన్ కల్యాణ్ పై జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.తెలంగాణ వాళ్ల నరదిష్టి తగిలింది అని మాట్లాడినందుకు ఇక్కడి ప్రజలకు వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజలది నరదిష్టి అయితే... హైదరాబాద్ లో ఉన్న ఆస్తులను అమ్ముకొని విజయవాడ వెళ్ళిపో అంటూ సీరియస్ అయ్యారు. "తెలంగాణ వాళ్ళ నర దిష్టి తగిలినందుకే కోనసీమ జిల్లాలోని కొబ్బరి చెట్లు మొండెం లేకుండా అయ్యాయని పవన్ కళ్యాణ్ అన్నాడు. పవన్ కళ్యాణ్ ఆంధ్రాకి డిప్యూటీ సీఎం, కానీ ఉండేది, బిజినెస్ చేసుకునేది తెలంగాణలో.

## మేమిద్దరం కలిసిపోయాం

- ఇక ఎలాంటి ఇబ్బందులు ఉండవు
- సాఫీగా పాలన సాగుతుంది
- సీఎం సిద్దరామయ్య, డిప్యూటీ సీఎం డీకే ప్రకటన
- బ్రేక్ ఫాస్ట్‌లో పాల్గొన్నామని వెల్లడి
- బీజేపీ, జేడీఎస్ అసత్య ప్రచారాలు చేస్తున్నది
- 2028లో గెలుపే లక్ష్యంగా పని చేస్తామని వెల్లడి

2లో..



## మేడారం జాతరకు విస్తృత ఏర్పాట్లు

- వేగంగా అభివృద్ధి పనులు...!
- విశ్వాసాలకు అనుగుణంగా పనులు
- ప్రతి కట్టడాన్ని జాతర పూజారుల సూచనలతో
- ఆదివాసీ పెద్దల సూచనలతో నిర్మాణాలు

2లో..

హైదరాబాద్, సిటీ టైమ్స్
ఆసియా ఖండంలోనే అతి పెద్దదైన మేడారం సమ్మక్క, సారలమ్మ జాతర అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయి.
భవిష్యత్ తరాలను దృష్టిలో పెట్టుకొని గిరిజన సంప్రదాయాలు, విశ్వాసాలకు అనుగుణంగా నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి.
ప్రతినిర్మాణం, ప్రతి కట్టడాన్ని పూర్తిగా జాతర పూజారులు, ఆదివాసీ పెద్దల సూచనలతో మేడారంలో శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి పనులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.



## వీరోచిత సంతకం కేసీఆర్

- తెలంగాణ అజరామర చరిత్రకు
- మాజీ మంత్రి హరీశ్ రావు వెల్లడి
- కేసీఆర్ చేపట్టిన ఆమరణ దీక్ష
- తెలంగాణ ఉద్యమగతిని మలుపు
- రాష్ట్ర ఏర్పాటుకు బాటలు వేసింది

2లో..

హైదరాబాద్, సిటీ టైమ్స్
కేసీఆర్ చేపట్టిన ఆమరణ దీక్ష తెలంగాణ ఉద్యమగతిని మలుపుతిప్పిందని ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. నాటి ఆమరణ దీక్ష తెలంగాణ ఏర్పాటుకు బాటలు వేసిందన్నారు. " 2009 నవంబర్ 29న కేసీఆర్ ఆమరణ దీక్ష చేపట్టారు. 'తెలంగాణ వచ్చుడో-కేసీఆర్ సచ్చుడో' నినాదంతో ఉద్యమం చేపట్టారు. 4 కోట్ల ప్రజల ఆకాంక్ష సాధనకు అలుపెరగని పోరాటం చేశారు. రాష్ట్రం కోసం ప్రాణ త్యాగం చేసేందుకూ సిద్ధపడ్డ ధీరత్వం కేసీఆర్‌ది. తెలంగాణ అజరామర చరిత్రకు వీరోచిత సంతకం కేసీఆర్"

# వాళ్లు మాయల పకీర్లు

**హైదరాబాద్, సిటీ టైమ్స్**

తెలంగాణ తల్లి చేతిలో బతుకమ్మను మాయం చేసింద్రు ఈ మాయల పకీర్లు. మన అమ్మను తీసేసి కాంగ్రెస్ బొమ్మను పెట్టింద్రు ఇయాల. తెలంగాణ తల్లిని తీసి కాంగ్రెస్ తల్లిని ఇయాల సెక్రెటేరియట్ల పెట్టింద్రు. తెలంగాణ తల్లి వద్దు అని సెక్రెటేరియట్ ముంగట రాహుల్‌గాంధీ తండ్రి బొమ్మను పెట్టింద్రు. ఈ దీక్షా దివస్ సాక్షిగా ఒక ప్రతిజ్ఞ మనందరం చేయాలే. ఇయాల దీక్షా దివస్ సాక్షిగా, కేసీఆర్ పోరాట స్ఫూర్తిగా చెబుతున్నాతిరిగి అదే జాగల తెలంగాణ తల్లిని పెట్టే బాధ్య మనందరిది. బరాబర్ పెడుదం. తిరిగి ఆ తెలంగాణ తల్లి చేతిలో బతుకమ్మ పెట్టే బాద్యత మనందరిది. ఈ దీక్షా దివస్ స్ఫూర్తిగా తెలంగాణ సోయిని సానబెట్టుకోవలిన రోజు అని గుర్తు చేసుకుందాం. -దీక్షా దివస్ సందర్భంగా కేటీఆర్

**అగ్ని గుండమై భగ భగ మండిన రోజు**

నవంబర్ 29, 2009 ఉద్యమ ప్రస్థానంలో ఒక ఉజ్వల దృశ్యం. సావు నోట్లో తలపెట్టిన ఒక సాహసి సాహసం. కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో, కేసీఆర్ శవయాత్రనా.. తెలంగాణ జైత్ర యాత్రనా.. అంటూ ఒక మహా నాయకుడు గర్జించిన రోజు నవంబర్ 29, 2009. ఒక నినాదం.. సమరనాదం యావత్ జాతిని ఏకం చేసింది. పోరాట సముద్రం పోటెత్తి సునామి సృష్టించిన రోజులు ఆ పదకొండు రోజులు. అగ్నిపర్వతం బద్దలైనట్టు.. భూకంపం పుట్టినట్టు.. పెను తుపాను తీరాన్ని తాకినట్టు తెలంగాణ ఉద్యమ శిఖరం శిగమూగింది ఆనాడు. ముక్కోటి గొంతులు ఒక్కటై.. నాలుగు దిక్కులు ఏకమై ఊరువాడ ఉగ్రూతలూగింది ఆ దీక్ష సందర్భంగా. పల్లెలు పట్టణాలు పరవళ్లుతొక్కినయి.

ఉద్యమ కెరటాలై ఎగిసిపడినయి మన యూనివర్సిటీలు, మన విద్యార్థి బృందాలు. మడి దున్నె రైతు, బడికెళ్లె విద్యార్థి, కార్ఖానాలో కార్మికుడు, కార్యాలయంలో ఉద్యోగి, నల్లకోటు వేసుకున్న లాయర్లు, తెల్లకోటు వేసుకున్న డాక్టర్లు, కలం పట్టిన జర్నలిస్టులు, దేశ విదేశాల్లోని ఎన్ఆర్ఐలు విజృంభించి రోడ్లమీదికొచ్చి బిడ్డా మా తెలంగాణ మాకియ్యి అని బరిగీసి కోట్లాడిన ఒక ఉత్కృష్ణమైన సందర్భం ఆనాటి కేసీఆర్ నిరాహార దీక్ష. ఒక బక్క పలుచని యోధుడు ఉక్కు కల్పంతో..మహా ఋషిలా తపస్సు చేస్తూ.. ఎవ్వరి మాటా వినకుండా మరణం అంచుల్లోకి పోతుంటే అగ్ని గుండమై భగ భగ మండిన రోజు నవంబర్ 29, 2009. దీక్షా - దివస్ సందర్భంగా మాజీ మంత్రి కేటీఆర్ తెలంగాణ భవన్‌లో మాట్లాడిన మాటలు

# వీరోచిత సంతకం కేసీఆర్

**హైదరాబాద్, సిటీ టైమ్స్**

కేసీఆర్ చేపట్టిన ఆమరణ దీక్ష తెలంగాణ ఉద్యమగతిని మలుపుతిప్పిందని ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. నాటి ఆమరణ దీక్ష తెలంగాణ ఏర్పాటుకు బాటలు వేసిందన్నారు. " 2009 నవంబర్ 29న కేసీఆర్ ఆమరణ దీక్ష చేపట్టారు. 'తెలంగాణ వచ్చుడోకేసీఆర్ సచ్చుడో' నినాదంతో ఉద్యమం చేపట్టారు. 4 కోట్ల ప్రజల ఆకాంక్ష సాధనకు అలుపెరగని పోరాటం చేశారు. రాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేసేందుకూ సిద్ధపడ్డ ధీరత్వం కేసీఆర్‌ది. తెలంగాణ అజరామర చరిత్రకు వీరోచిత సంతకం కేసీఆర్"

"నవంబర్ 29న కేసీఆర్ దీక్ష లేకుండా డిసెంబర్ 9 ప్రకటన లేదు. డిసెంబర్ 9 ప్రకటన లేకుండా తెలంగాణ రాష్ట్రం లేదు. దశాబ్దాల పోరాటంతోనే తెలంగాణ సిద్ధించింది తప్ప పాలకుల దయాదాక్షిణ్యాలతో కాదన్నది అక్షర సత్యం" అని హరీశ్‌రావు అన్నారు. రాష్ట్ర ఏర్పాటుకు కారణమైన కేసీఆర్ దీక్షా కాలం ఉద్యమ జ్ఞాపకాలు తన గుండెలో పదిలంగా ఉన్నాయంటూ ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు.

**సిద్దిపేటలో హరీశ్‌రావు బైక్ ర్యాలీ**

రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు దీక్షా దివస్‌ను ఘనంగా జరుపుకుంటున్నారు. సిద్ది పేటలో అంబేద్కర్ విగ్రహానికి హరీశ్‌రావు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నగరంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, యాదవరెడ్డి పాల్గొన్నారు. హైదరాబాద్‌లోనూ దీక్షా దివస్‌ను ఘనంగా జరుపుకుంటున్నారు. తెలంగాణ భవన్‌కు భారీగా బీఆర్ఎస్ శ్రేణులు తరలివచ్చాయి. ఈ సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి, అమరవీరులకు నివాళులర్పించారు. ఉస్మానియా యూనివర్సిటీలో బీఆర్ఎస్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టారు. కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలో మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో దీక్షా దివస్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవరం మాట్లాడుతూ.. కేసీఆర్ దీక్షతోనే తెలంగాణ వచ్చిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ ప్రాణత్యాగానికి కూడా సిద్ధపడ్డారని పేర్కొన్నారు. తెలంగాణను అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్‌దే అని చెప్పారు. ఖమ్మంలో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్సీ తాతా మధు, ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, చంద్రావతి పాల్గొన్నారు. తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. దీక్షా దివస్ సందర్భంగా సంగారెడ్డిలో అమరవీరులకు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, రాష్ట్ర నాయకులు దేవీప్రసాద్ ఇతర బీఆర్ఎస్ నాయకులు నివాళులర్పించారు.

**ఉద్యమ జ్ఞాపకాలు నా గుండెల్లో పదిలంగా ఉన్నాయి: హరీశ్‌రావు**

దీక్షా దివస్ సందర్భంగా తెలంగాణ ఉద్యమం నాటి రోజులను బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు గుర్తుచేసుకున్నారు. 'తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో' నినాదంతో 2009 నవంబర్ 29న ప్రారంభించిన ఆమరణ దీక్ష, ఉద్యమ గతిని మలుపు తిప్పిందని.. సరికొత్త చరిత్రకు నాంది పలికిందని.. తెలంగాణ ఏర్పాటుకు బాటలు వేసిందని తెలిపారు. 'రానే రాదు, కానే కాదు' అన్న ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటును సబ్బండ వర్గాలను ఏకం చేసి సుసాధ్యం చేసి చూపిన ఘన చరిత కేసీఆర్‌ది అని కొనియాడారు. నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష సాధనకు అలుపెరగని పోరాటం చేసిన చరిత్ర కేసీఆర్‌ది అని అన్నారు.

పదవులే కాదు, తెలంగాణ కోసం ప్రాణాలు సైతం త్యాగం చేసేందుకు సిద్ధపడ్డ ధీరత్వం కేసీఆర్‌ది అని హరీశ్‌రావు అన్నారు. తెలంగాణ అజరామర చరిత్రకు వీరోచిత సంతకం కేసీఆర్ అని వ్యాఖ్యానించారు. నాలుగు కోట్ల ప్రజల్లో మార్మోగే 'జై తెలంగాణ' అనే రణ నినాదం కేసీఆర్ అని అన్నారు. నవంబర్ 29న కేసీఆర్ దీక్ష లేకుండా డిసెంబర్ 9 ప్రకటన లేదు. డిసెంబర్ 9 ప్రకటన లేకుండా తెలంగాణ రాష్ట్రమే లేదని స్పష్టం చేశారు.

దశాబ్దాల పోరాటంతోనే తెలంగాణ సిద్ధించింది తప్ప పాలకుల దయాదాక్షిణ్యాలతో కాదన్నది అక్షర సత్యమని హరీశ్‌రావు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కారణమైన కేసీఆర్ దీక్షా కాలం ఉద్యమ జ్ఞాపకాలు నా గుండెలో పదిలంగా ఉన్నాయని.. జై తెలంగాణ అని నినదీస్తున్నాయి.. తెలంగాణ స్ఫూర్తిని నిత్యం రగిలిస్తున్నాయని అన్నారు.

# మేడారం జాతరకు విస్తృత ఏర్పాట్లు

**హైదరాబాద్, సిటీ టైమ్స్**



ఆసియా ఖండంలోనే అతి పెద్దదైన మేడారం సమ్మక్క, సారలమ్మ జాతర అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయి. భవిష్యత్ తరాలను దృష్టిలో పెట్టుకొని గిరిజన సంప్రదాయాలు, విశ్వాసాలకు అనుగుణంగా నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. ప్రతినిర్మాణం, ప్రతి కట్టడాన్ని పూర్తిగా జాతర పూజారులు, ఆదివాసీ పెద్దల సూచనలతో మేడారంలో శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి పనులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.

ఆదివాసీ సంప్రదాయాలకు పెద్దపీట వేస్తూ ఇలవేల్పులైన సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజుల గద్దెల ప్రాంగణాన్ని లక్షలాది మంది భక్తులు దర్శించుకునేందుకు వీలుగా పనులు చేపట్టారు.

కోట్లాది మంది భక్తి విశ్వాసాలతో ముడిపడి ఉన్న మేడారం జాతరకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నారు. ముందస్తుగా మొక్కులు చెల్లించుకునే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మేడారానికి వచ్చే ప్రధాన రహదారిలో మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ అయ్యాయి. జనవరి 3వ తేదీలోపే పూర్తి చేసే దిశగా కార్యాచరణను సిద్ధం చేశారు.

**గద్దెల వద్ద కెపాసిటీ పెంపు...**

భక్తుల సంఖ్యను దృష్టిలో పెట్టుకొని గద్దెల వద్ద కెపాసిటీ 3 వేల నుంచి 10వేల వరకు పెంచుతున్నారు. జాతర ప్రాశస్త్యానికి తగ్గట్లు భారీ ఎత్తున స్వాగత తోరణాల నిర్మాణంతో పాటు గద్దెల వద్దకు భక్తులు సులువుగా చేరుకోవడం, గద్దెల దర్శనం, బంగారం (బెల్లం) సమర్పణ, జంపన్న వాగులో స్నానాలు ఆచరించేందుకు అవసరమైన ఏర్పాట్లు జరుగుతున్నాయి.

జాతర ప్రారంభం నాటికి నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేస్తామని ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంఛార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చెప్పారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తామన్నారు. శుక్రవారం పలువురు మంత్రులతో కలిసి పర్యటించిన ఆయన... పనుల పురోగతిపై సమీక్షించారు.

"భక్తుల రద్దీ,ఆదివాసీ సంప్రదాయాలు మరియు భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని శాశ్వత నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి.సీఎం రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో గద్దెల నిర్మాణం,జంపన్న వాగు స్నానాల సదుపాయాలు,రోడ్ల విస్తరణ, పార్కింగ్,డ్రైనేజీ వంటి కీలక పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నాం. శాశ్వత సదుపాయాలతో మేడారాన్ని అభివృద్ధి చేసి,భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం" అని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ శుక్రవారం చెప్పారు.

**మేడారం జాతర ఎప్పుడంటే...?**

మేడారం సమ్మక్క, సారలమ్మ మహాజాతర తేదీలను ఈ ఏడాది జూలైలోనే ఖరారు చేశారు. 2026 జనవరి 28వ తేదీ బుధవారం సారలమ్మ రాకతో జాతర ప్రారంభమవుతుంది. 29న గురువారం సమ్మక్క దేవత గద్దెకు రావడం, 30న శుక్రవారం భక్తులు మొక్కులు సమర్పించుకోవడం, 31వ తేదీ దేవతల వనప్రవేశంతో జాతర ముగియనుంది.

# మేమిద్దరం కలిసిపోయాం

**బెంగళూరు, సిటీ టైమ్స్**

కర్ణాటక సీఎం కుర్చీ కోసం సమరం వేళ కాంగ్రెస్ అధిష్ఠానం ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య , ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ లు శనివారం బ్రేక్‌ఫాస్ట్ చేసేందుకు ఒక్కచోట కలిశారు. అనంతరం సిద్ధరామయ్య మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. తమ మధ్య గతంలో ఎలాంటి భేదాభిప్రాయాలు లేవని.. ఇకముందు కూడా ఉండబోవని స్పష్టంచేశారు. కేసీ వేణుగోపాల్ సూచనల మేరకు తాము బ్రేక్‌ఫాస్ట్ భేటీలో పాల్గొన్నామని.. కానీ ఏ విషయం పైనా చర్చించలేదని తెలిపారు. నెల రోజుల ముందు నుంచి అందరిలో ఉన్న గందరగోళానికి తెరదించేందుకే ఈ బ్రేక్‌ఫాస్ట్ భేటీ జరిగిందన్నారు. భాజపాజేడీఎస్ తమపై అసత్య ప్రచారాలు చేస్తోందని సిద్ధరామయ్య దుయ్యబట్టారు. ప్రతిపక్షాల అసత్య ప్రచారాలను తాను, డీకే ఉమ్మడిగా ఎదుర్కొంటామన్నారు. ప్రస్తుతం తమ పార్టీ 2028 ఎన్నికలు, స్థానిక ఎన్నికల పైనే ప్రధానంగా దృష్టిసారించినట్లు తెలిపారు. 2028లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పని చేస్తామన్నారు.



**కలిసి పనిచేస్తాం: డీకే శివకుమార్**

కర్ణాటక ప్రజల మద్దతుతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని.. వారికిచ్చిన వాగ్దానం ప్రకారం తాను సిద్ధరామయ్యతో కలిసి పని చేస్తానని డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ పేర్కొన్నారు. తాము పార్టీకి విశ్వాసపాత్రులైన సైనికుల్లా పని చేస్తున్నామని.. హైకమాండ్ ఏం చెప్పినా.. దానిని అందరం అనుసరిస్తామని స్పష్టంచేశారు. ప్రస్తుతం పార్టీ పలు సమస్యలు ఎదుర్కొంటోందని.. 2028లో రానున్న కర్ణాటక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామన్నారు. నాయకత్వం విషయంలోనూ హైకమాండ్ నిర్ణయమే ఫైనల్ అని పేర్కొన్నారు. సీఎం సిద్ధరామయ్యతో జరిగిన భేటీలో రాబోయే అసెంబ్లీ సమావేశం సహా పలు విషయాల పై చర్చలు జరిపినట్లు తెలిపారు. ఇంతకాలం పార్టీ పెద్దలు తనను వేచి ఉండాలని సూచించడంతో తాను ఎదురుచూస్తున్నానని.. ఇంకొంతకాలం కూడా వేచి ఉండడానికి సిద్ధమేనని అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి మార్పు గురించి ఊహాగానాలు వినిపిస్తున్న విషయం తెలిసిందే. రెండున్నరేళ్ల తర్వాత ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌కు సీఎం బాధ్యతలు అప్పగించేలా అప్పట్లో ఓ ఒప్పందం కుదిరిందని ప్రచారం జరుగుతోంది. పార్టీ దీనిని పదే పదే ఖండిస్తున్నా.. ఈ అంశం రాజకీయ చర్చకు కేంద్రంగా మారింది. ఈ నేపథ్యంలోనే పార్టీ హైకమాండ్ సూచనల మేరకు సిద్ధూ, డీకే నేడు ఒక్క చోట సమావేశమయ్యారు.

# ఐబొమ్మ పూర్తి పేరు ఏంటో తెలుసా..?

- రివీల్ చేసిన ఇమ్మడి రవి
*- రెండో విడత మూడు రోజుల కస్టడీ పూర్తి
- రవి మెయిల్స్ నుంచి 21 వేల సినిమాల వివరాలు
- అధునాతన సాంకేతిక సమాచార సేకరణ

**హైదరాబాద్, సిటీ టైమ్స్**

ఐబొమ్మ , బప్పం వంటి ప్రముఖ సినీ పైరసీ వెబ్‌సైట్ల నిర్వాహకుడు ఇమ్మడి రవి రెండో విడత కస్టడీ విచారణ పూర్తయింది. మూడు రోజుల పాటు జరిగిన ఈ విచారణలో.. సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అనేక కీలక సమాచారాన్ని, సాంకేతిక వివరాలను సేకరించారు. రవి నుంచి సేకరించిన డాటా ఆధారంగా.. పోలీసులు ఈ పైరసీ నెట్‌వర్క్‌ను కూకటివేళ్లతో సహా ఛేదించేందుకు సిద్ధమవుతున్నారు.

పోలీసుల విచారణలో రవి అందించిన వివరాలు.. పైరసీ నెట్‌వర్క్ నిర్వహణపై స్పష్టతను ఇచ్చాయి. రవి మెయిల్స్‌లో దాచిపెట్టిన స్పామ్ , హైడ్ ఫైల్స్ లోనే పైరసీకి సంబంధించిన డాటా మొత్తం భద్రపరిచినట్లు సీసీఎస్ పోలీసులు గుర్తించారు.

ఐబొమ్మ, బప్పం వెబ్‌సైట్‌లలో మొత్తం 21 వేలకు పైగా సినిమాలు అప్‌లోడ్ అయినట్లు పోలీసులు నిర్ధారించారు. పైరసీకి సంబంధించిన అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ గురించి పోలీసులకు వివరంగా చెప్పినట్లు తెలుస్తోంది. ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లలో వచ్చే కంటెంట్‌ను సైతం రికార్డింగ్ చేయగలిగామని అతడు వెల్లడించాడు. రికార్డింగ్ చేసిన సినిమా ఆడియో, వీడియో క్వాలిటీని పెంచడం కోసం కరేబియన్ దీవుల్లో ఉన్న ఔట్‌సోర్సింగ్ సంస్థలతో ఒప్పందం చేసుకున్నట్లు తెలిపాడు. రవి వెబ్‌సైట్ల పేర్ల వెనుక ఉన్న ఆసక్తికర విషయాలను కూడా పోలీసులకు వివరించాడు.

విశాఖపట్నంలో సినిమాను 'బొమ్మ' అని పిలవడం అలవాటు. ఇంటర్నెట్‌లో బొమ్మను చూపిస్తుందనే ఉద్దేశంతో 'ఇంటర్నెట్ బొమ్మ' అని పేరు పెట్టినట్లు తెలిపాడు. మొదట్లో ఈ సైట్‌కు 'బలపం' అని పేరు పెట్టాలని అనుకున్నా.. డొమైన్ నేమ్‌లో 'L' అనే అక్షరంతో సాంకేతిక సమస్యలు రావడంతో 'బప్పం' అని పేరు నిర్ణయించినట్లు వెల్లడించాడు.

రెండో విడత కస్టడీ మొదటి రోజు విచారణలో.. ఎన్‌జీల నెట్‌వర్క్, వారి ఆర్థిక వ్యవహారాలపై పోలీసులు కీలక లీడ్‌ను సంపాదించారు. ఈ నెట్‌వర్క్‌ను నడుపుతున్న మిగతా ముఠా సభ్యుల వివరాలు.. ఐపీ మాస్క్ చేసి అనధికారిక వెబ్‌సైట్‌లను నిర్వహిస్తున్న తీరుపై పోలీసులు లోతుగా ఆరా తీశారు. ప్రహ్లాద్ అనే వ్యక్తి గురించి రవి సమాచారం ఇవ్వగా.. తాము కేవలం ఆన్‌లైన్ లింకుల ద్వారానే కనెక్ట్ అయ్యామని తెలిపాడు.

రవి ఆ లింకులను పోలీసులకు చూపించబోగా.. అంతలోనే ఆ లింకులు రివోక్ అయ్యాయి. వీటిపై పోలీసులు సాంకేతిక పరిశోధన చేస్తున్నారు. మూడు రోజుల కస్టడీ పూర్తవడంతో రవిని నాంపల్లి కోర్టుకు హాజరుపరిచి.. అక్కడి నుంచి చంచల్‌గూడ జైలుకు తరలించారు. సినీ పైరసీ కేసులో ఐపీ మాస్క్ లింక్స్ పై, ఈ నెట్‌వర్క్‌పై పోలీసులు త్వరలోనే కీలక ప్రకటన చేసే అవకాశం ఉంది.

# ఇందిరమ్మ చీరల పంపిణీకి బ్రేక్

**హైదరాబాద్, సిటీ టైమ్స్**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి తాత్కాలికంగా విరామం ప్రకటించారు. రాష్ట్రంలో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల కారణంగా.. ఎన్నికల కోడ్ అమలులో ఉండటంతో.. ఈ చీరల పంపిణీని నిలిపివేయాలని ఎన్నికల సంఘం అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా.. గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నికల ప్రక్రియ మొదలవడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని మహిళలకు పండుగలు, ఇతర సందర్భాలను పురస్కరించుకొని ఉచితంగా చీరలను పంపిణీ చేయాలని ప్రభుత్వం ఈ ఇందిరమ్మ చీరల పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం ద్వారా వస్త్ర పరిశ్రమకు, ముఖ్యంగా చేనేత కార్మికులకు ఉపాధి కల్పించడం కూడా ఒక ముఖ్య ఉద్దేశం.

రాష్ట్ర ప్రభుత్వం కోటి చీరలను మహిళలకు పంపిణీ చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటివరకు ప్రభుత్వం దాదాపు 44 లక్షల చీరలను లబ్ధిదారులకు విజయవంతంగా పంపిణీ చేసింది.

ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నప్పటికీ.. అధికారులు పట్టణ ప్రాంతాల్లోని మహిళలకు ఈ చీరలను అందించేందుకు కొత్త కార్యాచరణను ప్రకటించారు. పట్టణ ప్రాంతాల్లోని మహిళా లబ్ధిదారులకు మార్చి 1వ తేదీ నుంచి మార్చి 8వ తేదీ వరకు ఈ ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయనున్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ చీరలను పంపిణీ చేయడం ద్వారా ఈ పథకానికి మరింత ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వం యోచిస్తోంది.గ్రామ పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల, నామినేషన్ల స్వీకరణతో రాష్ట్రంలో ఎన్నికల వేడి మొదలైంది. ఈ స్థానిక సంస్థల ఎన్నికలు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి అత్యంత ప్రతిష్ఠాత్మకంగా మారాయి. ఇటీవల జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భారీ మెజార్టీతో విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ.. అదే ఉత్సాహంతో ఈ లోకల్ బాడీ ఎన్నికల్లోనూ తమ రాజకీయ వ్యూహాలను అమలు చేస్తోంది.పంచాయతీ ఎన్నికలు మూడు విడతలుగా జరగనున్నాయి. తొలి విడత డిసెంబర్ 11న, రెండో విడత డిసెంబర్ 14న, మూడో విడత డిసెంబర్ 17న నిర్వహించనున్నారు. ఎన్నికలు ముగిసిన.. కోడ్ ఎత్తివేసిన తర్వాత గ్రామీణ ప్రాంతాల్లో మిగిలిన చీరల పంపిణీని వెంటనే పునఃప్రారంభించడానికి అధికారులు సిద్ధంగా ఉన్నారు.

# రాజీవ్ గాంధీ పేరు తీస్తే తాట తీస్తాం

**హైదరాబాద్, సిటీ టైమ్స్**

ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. తెలంగాణ సాధనలో అమరవీరుల త్యాగాల కంటే కేసీఆర్ దీక్షను పెద్దది అని చెప్పుకోవడం సరైందా అని ప్రశ్నించారు. కేసీఆర్ చేసిన దీక్ష నిజంగా ఎలా జరిగిందో ప్రజలందరికీ తెలుసని, ఆ దీక్షను మహోన్నతంగా చూపించడానికి బీఆర్ఎస్ ప్రయత్నం చేయడం దారుణమని వ్యాఖ్యానించారు.

దయాకర్ మాట్లాడుతూ.. తెలంగాణ కోసం ప్రాణాలు అర్పించిన శ్రీకాంతాచారి, యాదయ్య, ఇషాన్ రెడ్డి, కానిస్టేబుల్ కిష్టయ్య వంటి అమరవీరుల త్యాగాలు ఎంత గొప్పవో గుర్తు చేశారు. అలాంటి త్యాగాలను పక్కన పెట్టి కేసీఆర్ దీక్షను ప్రోత్సహించడం బీఆర్ఎస్ నాయకుల రాజకీయ నాటకమని అన్నారు. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కేసీఆర్ దీక్షపై విమర్శలు చేస్తే కేటీఆర్ ఎందుకు అంత అసహనం చూపుతున్నాడని దయాకర్ ప్రశ్నించారు. కాంగ్రెస్‌లో పనిచేసిన కాలంలో తెలంగాణ కోసం చిన్నారెడ్డి సంతకాల సేకరణలో మహేష్ గౌడ్ కీలకపాత్ర పోషించారని గుర్తు చేశారు. సాగరహారం రోజున కేసీఆర్, కేటీఆర్ ఎక్కడ ఉన్నారని కూడా ప్రశ్నించారు.బీఆర్ఎస్ నాయకత్వంపై దయాకర్ ఘాటు వ్యాఖ్యలు చేస్తూ.. కాంగ్రెస్ విలీనానికి కేసీఆర్ అవకాశవాద రాజకీయాల వల్లే అడ్డుపడ్డాడని, మిలియన్ మార్చ్‌ను కూడా వ్యతిరేకించాడని తెలిపారు. గద్దర్, కోదండరాం, అందె శ్రీ, గూడ అంజయ్య వంటి ఉద్యమకారులు కేసీఆర్‌కు నచ్చరని అన్నారు. ఉద్యమ సమయంలో మరణించిన శ్రీకాంతాచారిని బీఆర్ఎస్ గుర్తు చేసుకోదని ఎత్తి చూపారు.సోనియా గాంధీ వల్లే తెలంగాణ ఏర్పడిందని కేసీఆర్ అనేకసార్లు చెప్పినా, అదే సోనియా గాంధీని తర్వాత అవమానించడం అతని స్వభావానికి నిదర్శనమని దయాకర్ చెప్పారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌ను చంపడానికి కేసీఆర్ ప్రయత్నించాడని ఆరోపించారు. రేవంత్ రెడ్డి సీఎం అయ్యి సోనియా గాంధీకి తెలంగాణ బహుమతి ఇచ్చారని, బీఆర్ఎస్‌గా మారిన రోజే కేసీఆర్ పార్టీలో తెలంగాణ ఆత్మ చనిపోయిందని విమర్శించారు. అందె శ్రీ అంత్యక్రియల సందర్భంగా రేవంత్ రెడ్డి చూపిన మానవత్వం అందరిని ఆకట్టుకుందని అన్నారు. కేటీఆర్ రాజీవ్ గాంధీపై వ్యాఖ్యలు చేస్తే సహించబోమని దయాకర్ హెచ్చరించారు. ప్రస్తుతం బీఆర్ఎస్‌లో 420 ముద్ర వేసుకున్న నాయకులు మాత్రమే మిగిలారని, సర్పంచ్ ఎన్నికల్లో సెంటిమెంట్ కోసం హడావిడి చేస్తున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణ ఉద్యమం పేరిట రాష్ట్రాన్ని దోచుకున్నవారు బీఆర్ఎస్ నాయకులేనని వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమకారులకు చూపుతున్న గౌరవం ప్రత్యేకమని, కేసీఆర్ మాత్రం ఉద్యమకారులను జైల్లో పెట్టిన చరిత్ర కలిగి ఉన్నాడని దయాకర్ అన్నారు. తెలంగాణ ప్రజల రుణం తీర్చుకునే పనిలో రేవంత్ రెడ్డి ఉన్నారని, ఆయన పాలన మానవతా స్ఫూర్తిని ప్రతిబింబిస్తోందని పేర్కొన్నారు.

# హైదరాబాద్‌కు తరలిరండి

**హైదరాబాద్, సిటీ టైమ్స్**

తరలిరండి - ఉజ్వల తెలంగాణలో పాలుపంచుకోండి.." అన్న నినాదంతో ప్రజా ప్రభుత్వం నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు ప్రపంచంలో పేరొందిన ప్రముఖులు, పారిశ్రామిక వేత్తలు, టెక్నాలజీ రంగ నిపుణులు హాజరుకానున్నారు. డిసెంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాద్ భారత్ ఫ్యూచర్ సిటీ లో జరగనున్న ఈ సదస్సు నిర్వహణకు భారీ ఎత్తున ఏర్పాట్లు జరుగుతున్నాయి. హైదరాబాద్ చరిత్రలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఈ అంతర్జాతీయ సదస్సు నిర్వహించాలని నిర్ణయించిన ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి ప్రముఖులకు ఆహ్వానాలు పంపించారు. ఇందుకోసం దేశ విదేశాలకు చెందిన దాదాపు 3 వేల మంది ప్రముఖులకు ప్రభుత్వం ఆహ్వానిస్తోంది. బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లేయర్ , ట్రంప్ మీడియా అండ్ టెక్నాలజీ గ్రూప్ డైరెక్టర్ ఎరిక్ స్విడర్ , పారిశ్రామిక దిగ్గజం ఆనంద్ మహీంద్రా , యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ రాయల్ ఫ్యామిలీ సభ్యులు, వివిధ కంపెనీల అంతర్జాతీయ స్థాయి సీఈఓలు సదస్సుకు హాజరవుతున్నట్టు ఇప్పటికే సమాచారం పంపించారు.

యూఏఈ రాజవంశానికి చెందిన, ఎమిరేట్స్ గ్లోబల్ ఇన్వెస్ట్ మెంట్స్ డైరెక్టర్ షేఖ్ తారిక్ బిన్ ఫైజల్ అల్ ఖసిమి, రస్ అల్ ఖైమా ప్రతినిధులు, డుయిష్ బోర్సే గ్రూప్ హెడ్ లుడ్విగ్ హింజెల్మన్, ఎన్రిషన్ వ్యవస్థాపక భాగస్వామి విన్స్టన్, మాండయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్ గ్రూప్ సీఈఓ బెన్నెట్ నియోతో పాటు పలు టెక్ కంపెనీల సీఈవోలు, పెట్టుబడిదారులు, స్టార్టప్ వ్యవస్థాపకులు ఈ సదస్సులో పాల్గొనడానికి ఇప్పటికే సంసిద్ధతను తెలియజేశారు. '2047 నాటికి వికసిత్ భారత్ జాతీయ వృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా ప్రజా ప్రభుత్వం 'తెలంగాణ రైజింగ్ 2047' దార్శనిక పత్రం తయారు చేసింది. ఆర్థిక వృద్ధి, అన్ని రంగాల ప్రగతి, సంక్షేమం, సాధికారత, సమ్మిళిత వృద్ధి లక్ష్యంగా భవిష్యత్తు తెలంగాణకు రోడ్‌మ్యాప్‌ను రూపొందించింది. ఈ లక్ష్యాలను.. ప్రభుత్వం సంకల్పాన్ని ప్రపంచ వేదికపై ప్రదర్శించేందుకు డిసెంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 ను నిర్వహిస్తున్నాం. తప్పకుండా తరలిరండి..' అని ముఖ్యమంత్రి పేరిట సందేశంతో ఆహ్వాన లేఖలు పంపించారు. తెలంగాణ భవిష్యత్ ప్రణాళికలను ఆవిష్కరించడం, పెట్టుబడులకు గమ్యస్థానంగా రూపొందిన ఇక్కడి వాతావరణం, విధానాలు, స్పష్టమైన లక్ష్యాలతో రాష్ట్ర అభివృద్ధి సాధన అంశాలను ఈ వేదికగా చాటి చెప్పాలని ప్రభుత్వం సంకల్పించింది.

**లియోనెల్ మెస్సీ..**

**రెండు రోజుల పాటు జరిగే సదస్సులో డిసెంబర్ 9న తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంట్‌ను ముఖ్యమంత్రిఆవిష్కరిస్తారు. తర్వాత ఈనెల 13న ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజం, గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్ లయనెల్ మెస్సీ హైదరాబాద్‌కు రానున్నారు. ఆయన పాల్గొనే వేడుకలోనే ప్రత్యేక ఫుట్‌బాల్ మ్యాచ్ నిర్వహిస్తారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సదస్సుకు ఇది ప్రత్యేక ఆకర్షణగా, ముగింపు ఘట్టంగా నిలువనుంది.**

## కేసీఆర్ ను మరోమారు ముఖ్యమంత్రి చేసేవరకు

# ప్రతి నాయకుడు, కార్యకర్త దీక్షగా పనిచేయాలి

**- బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్ పిలుపు**

**కుత్బుల్లాపూర్, సిటీ టైమ్స్:**

మరోసారి ముఖ్యమంత్రిగా . కేసీఆర్ కావాలని ప్రతి నాయకుడు కార్యకర్తలు దీక్షగా పని చేయాలని బిఆర్ఎస్ ఎల్ విప్ ఎమ్మెల్యే కెపి వివేకానంద్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధి గండి మైసమ్మ లోని మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అధ్యక్షతన నిర్వహించిన "దీక్షా దివాస్" కార్యక్రమంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ తో పాటుగా ఎమ్మెల్సీ నవీన్ రావు, మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, బండారి లక్ష్మారెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి, పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి



లక్ష్మారెడ్డి, ఎంబీసీ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్ లు పాల్గొని తెలంగాణ రాష్ట్ర సాధకులు, బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....అడుగడుగున అవమానాలు, వివక్షతకు గురైన ఈ ప్రాంతం ప్రత్యేక రాష్ట్ర సాధన ద్వారా ఆవిర్భవించిన తెలంగాణను పదేళ్ల కాలంలో దేశంలోనే అగ్రపథాన నిలిపిన దార్శనికులు, బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. నాడు తెలంగాణ రాష్ట్రం కోసం తమ పదవులను సైతం తృణప్రాయంగా వదిలేసిన గొప్ప నాయకులు కేసీఆర్ అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన తీరును, ఉద్యమ పంథాను నేటి యువతకు తెలియజేయాలన్నారు. రానున్న తెలంగాణ సార్వత్రిక ఎన్నికల్లో కేసీఆర్ ని మరోమారు సీఎం చేసే వరకు ప్రతీ నాయకుడు, కార్యకర్త ఒక దీక్షతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, అభిమానులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిని ప్రజా అవసరాలకు వినియోగించాలి







**- ఆకుల సతీష్, ఆంజనేయులు**

**దుండిగల్ , సిటీటైమ్స్:**

దుండిగల్ మండలం మల్లంపేట గ్రామం సర్వేనెంబర్ 258(4.5ఎకరాలు)55(1ఎకరాలు) ప్రభుత్వ భూమిని చిన్నచిన్న ఆక్రమణలు తొలగించి, ప్రభుత్వ స్థలాన్ని ప్రభుత్వ పాఠశాల లేక రైతు బజార్ బస్సు డిపో కోసం స్వాధీనం చేసుకొని వినియోగించాలని శనివారం దుండిగల్ ఎమ్మార్వోకు ఆకుల సతీష్ ఆధ్వర్యంలో ఆంజనేయులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆకుల సతీష్ఆంజనేయులు మాట్లాడుతూ.. మల్లంపేట గ్రామం, సర్వే నెంబర్ 258 నందు 4.25 ఎకరాల ప్రభుత్వ భూమి కలదు. ప్రభుత్వ భూమి నందు నాలుగు ప్రాంతాల్లో జరిగినాయి. ప్రభుత్వ భూమి నందు గతంలో రైతు బజార్ కోసం పనులు కూడా చేయడం జరిగింది. ఈ ప్రభుత్వ భూమి నందు దాదాపు ఎకరం వరకు ఆక్రమణ అక్రమ నిర్మాణాలు చోటు చేసుకున్నాయి. ఔటర్ రింగ్ రోడ్డు ఆనుకొని ఉన్న 4.25 ఎకరాల (100 కోట్ల విలువైన) ప్రభుత్వ స్థలం 90% ఖాళీగా ఎలాంటి ఫెన్సింగ్ లేకపోవడం వల్ల రోజు ఆక్రమణకు గురవుతుంది. కావున ఇట్టి విలువైన ప్రభుత్వ స్థలం మల్లంపేట ప్రభుత్వ పాఠశాల ప్రతి వర్షాకాలంలో వర్షపు నీటి వల్ల మునిగిపోతుంది. కావున ప్రభుత్వ పాఠశాలకి గతంలో రైతు బజార్ కోసం కేటాయించిన విధంగా దీనిని కేటాయించడమే కాకుండా ఫెన్సింగ్ వేసి రక్షించాలని ,అంతేకాకుండా ఈ ప్రభుత్వ స్థలాన్ని ఆనుకొని షెడ్డు నిర్మించి వ్యాపారం చేస్తున్న వాటిని కూల్చివేయాలని, అంతేకాకుండా ఇటీవల వెంచర్ వారు ఫెన్సింగ్ వేసిన దాంట్లో కూడా కొద్ది స్థలము వస్తుంది. కావున తక్షణమే సర్వే చేసి ప్రభుత్వ భూమిని గుర్తించి ఆక్రమణలను తొలగించడమే కాకుండా ప్రభుత్వ భూమిని పాఠశాల/రైతు బజార్ కోసం కేటాయించడం ద్వారా ఆక్రమణలకు గురి కాకుండా రక్షించడమే కాకుండా, ప్రజా అవసరాలకు వినియోగించిన లక్ష్యం నెరవేరుతుంది అని తెలిపారు. సర్వే నెంబర్ 55 ప్రభుత్వ స్థలం సర్వే చేసి గుర్తించి, ఆలయం నందు బస్సు పార్కింగ్ కి సరిపోవడం లేదు కాబట్టి మల్లంపేటకు వచ్చే బస్సుల పార్కింగ్ కోసం బస్ స్టాప్ కోసం కేటాయించాలని మనవి చేస్తున్నాను అని తెలిపారు. అంతేకాకుండా సర్వే నెంబర్ 55 ప్రభుత్వ భూమి పక్కనే రెండు వెంచర్లల్లో కొద్దిగా కలిసి ఉన్నది కాబట్టి సర్వే చేసి దాన్ని కూడా పరిరక్షించాలని ఇదే సర్వే నెంబర్లు షాపులను తొలగించి ఈ భూములను ప్రజా అవసరాలకు వినియోగించాలని కోరడం జరిగింది అని తెలిపారు తక్షణమే స్పందించిన ఎమ్మార్వో తప్పకుండా ప్రభుత్వ స్థలాన్ని కాపాడి ,ప్రజా అవసరాలకి ఉపయోగపడే విధంగా రక్షించడమే కాకుండా వినియోగిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో అరుణ్ రావు, పండు, హరిదాస్, బాలరాజు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.




# సైబర్ నేరాలు, డిజిటల్ మోసాలపై అవగాహన కార్యక్రమాలు

**- వీధి నాటకంతో సైబర్ భద్రతపై ప్రత్యేక దృష్టి**

**హైదరాబాద్ , సిటీ టైమ్స్:**

సైబర్ నేరాలు, డిజిటల్ మోసాలపై అవగాహన కల్పించే లక్ష్యంతో టెంపెస్ట్ అడ్వర్టైజింగ్ ఇటీవల ఒక అత్యంత ప్రభావవంతమైన కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమాన్ని నిర్వహించింది. సైబర్ క్రైమ్ బ్రాంచ్ కు చెందిన డి విజయ్ కుమార్ ఈ ప్రచారాన్ని ప్రారంభించారు. సత్వా నాలెడ్జ్ సిటీలోని వేలాది మంది ఉద్యోగులను ఆకర్షించడానికి ఈ ప్రచారం సృజనాత్మకత, విద్య, వినోదం వంటి అంశాలను అద్భుతంగా మేళవించింది. సీనియర్ వైస్ ప్రెసిడెంట్, బ్రాంచ్ హెడ్ రేఖ ఓస్వాల్ తో కలిసి ఎండి




తురాబ్ లక్డావాలా ఈ కార్యక్రమానికి నాయకత్వం వహించారు. ఒక వీధి నాటకంతో (నుక్కడ్ నాటక్) ప్రారంభమై 10 రోజుల డిజిటల్ అవగాహన ప్రచారంగా సోషల్ మీడియా అంతటా విస్తరించింది. ఇందులో ఆకర్షణీయమైన మీమ్స్ , ఈమెయిలర్ లు, సమాచారంతో కూడిన పోస్టులు, ఒక ప్రత్యేక వెబ్సైట్ ఉన్నాయి. ఈ వెబ్సైట్ ను ఐపీఎస్ అధికారి, ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డాక్టర్ మహేందర్ రాథోడ్ ప్రారంభించారు. పూజా చౌటియా, గ్రిష్మా షా దోషి, మితాలి భదోటారియా, మోస్మి జైన్, చేతాలి ప్రదర్శించి మంత్రముగ్ధులను చేసే వీధి నాటకం, నిజ జీవిత సైబర్ బెదిరింపులను డిజిటల్ మోసాల అనేక రూపాలను హైలైట్ చేయడానికి హాస్యాన్ని సులభంగా అర్థం చేసుకోగలిగే కథా కథనంతో అందరినీ ఆకట్టుకున్నారు.

## ఆస్ట్రేలియా పౌరులను లక్ష్యంగా పెట్టుకున్న

# అంతర్జాతీయ ముఠా గుట్టురట్టు

**- మాధాపూర్‌లో అంతర్జాతీయ సైబర్ క్రైమ్ రాకెట్ 9 మంది అరెస్ట్**

**శేరిలింగంపల్లి, నవంబర్ 29 (సిటీటైమ్స్):**

సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో మాదాపూర్ కేంద్రంగా ఆస్ట్రేలియా పౌరులను లక్ష్యంగా పెట్టుకున్న అంతర్జాతీయ సైబర్ నేరాల ముఠా గుట్టురట్టు చేశారు సైబరాబాద్ పోలీసులు. అంతర్జాతీయ ఆన్లైన్ మోస రాకెట్‌ను సైబరాబాద్ ప్రత్యేక ఆపరేషన్స్ బాలానగర్, సైబర్ నేర విభాగం బృందాలు సంయుక్తంగా ఛేదించి 9మంది నిందితులను అదుపులోకి తీసుకున్నారు. మాధాపూర్ అయ్యప్ప సొసైటీ ప్రాంతంలో నడుస్తున్న ఈ ఫేక్ కాల్ సెంటర్‌పై దాడులు జరిపిన పోలీసులు తొమ్మిది మందిని అరెస్ట్ చేసి పన్నెండు కంప్యూటర్లు, ఇరవై ఒక్క మొబైల్ ఫోన్లు, నెట్ రౌటర్లు, ఒక వాహనం తదితర పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఖమ్మం జిల్లాకు చెందిన ప్రవీణ్, ప్రకాష్ అనే వ్యక్తి 2024లో "రిడ్జ్ ఐటీ సొల్యూషన్స్" అనే పేరుతో ఈ నకిలీ కాల్ సెంటర్‌ను ప్రారంభించి కోల్‌కతా నుంచి ఏడుగురిని హైదరా




బాదుకు తీసుకువచ్చి ఆస్ట్రేలియా పౌరులను మోసం చేసే విధానంలో ప్రత్యేక శిక్షణ ఇచ్చినట్టు విచారణలో బయటపడింది. ముందుగా మోసగాళ్ల ఒక గుంపు ఆస్ట్రేలియా పౌరులకు "వైరస్ అలర్ట్ పాప్అప్" సందేశాలు పంపించి "మీ కంప్యూటర్ హ్యాక్ అయింది... వెంటనే ఈ కస్టమర్ సేవా నంబరుకు కాల్ చేయండి" అని భయపెట్టేది. ఆ నంబరుకు బాధితులు కాల్ చేస్తే ఆ కాల్‌ను ఇంటర్నెట్ కాలింగ్ అప్లికేషన్ ద్వారా నేరుగా మాధాపూర్‌లోని ఈ ఫేక్ కేంద్రానికి మళ్లించుకునే వారు. అక్కడి టెలికాలర్లు బాధితులను నమ్మించి "రిమోట్ యాక్సెస్ యాప్" ద్వారా వారి కంప్యూటర్‌ను తమ నియంత్రణలోకి తెచ్చుకుని తర్వాత వారి ఆన్‌లైన్ బ్యాంకింగ్‌లోకి ప్రవేశించి భారీ మొత్తాలను ఆస్ట్రేలియాలో ఉన్న భారతీయుల బ్యాంక్ ఖాతాలకు మళ్లించేవారు. ఆ తర్వాత ఆ డబ్బును హవాలా మార్గాలు, క్రిప్టో మార్పిడి, ఇతర రహస్య పద్ధతుల ద్వారా భారత్‌కు తీసుకొచ్చే వ్యవస్థను ప్రవీణ్-ప్రకాశ్ నడిపినట్టు అధికారులు నిర్ధారించారు. ఈ విధానంతో గత రెండు సంవత్సరాల్లో రూ.8-10 కోట్లు వరకు మోసపోయినట్టు సైబర్ నేర విభాగం అంచనా వేస్తోంది. దాడిలో నిందితుల మొబైల్లో 45 ఆస్ట్రేలియా బ్యాంక్ ఖాతాల వివరాలు లభించాయి. అసలు వాడిన ఖాతాల సంఖ్య వందల్లో ఉండొచ్చని పోలీసులు భావిస్తున్నారు. అరెస్ట్ అయిన తొమ్మిది మంది ఖమ్మం, కోల్‌కతా, ఒడిశా ప్రాంతాలవారు. వీరిలో కొందరు టెలీకాలర్లు కాగా, మరికొందరు రోజువారీ కార్యకలాపాలు, నివాస ఏర్పాట్లు చూసినవారని అధికారులు తెలిపారు. స్వాధీనం చేసిన పరికరాలు, బ్యాంకు వివరాల ఆధారంగా మరిన్ని బాధితులు బయటకు వచ్చే అవకాశముందని పోలీసులు చెబుతున్నారు. విదేశాల్లో చదువుతున్న విద్యార్థులు, అక్కడి తల్లిదండ్రులు తమ అంతర్జాతీయ బ్యాంక్ ఖాతాలను ఎవరితోనూ పంచుకోవద్దని, అలాంటి ఖాతాలు ఇటువంటి మోసం రాకెట్లకు ప్రధాన ఆధారాలుగా మారుతున్నాయని పోలీసులు హెచ్చరించారు. ఏవైనా అనుమానాస్పద పాప్అప్‌లు, కాల్స్, ఆన్‌లైన్ మోసాలు కనిపిస్తే వెంటనే 1930 మోసం నివేదన సంఖ్యకు లేదా సైబరాబాద్ వాట్సాప్ 9490617444కు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

## సైబర్ క్రైమ్ టీమ్ ఆధ్వర్యంలో ప్రత్యేక డ్రైవ్

**38సెక్స్ వర్కర్లు,ఒక ట్రాన్స్ జెండర్ అరెస్ట్**

**శేరిలింగంపల్లి, సిటీటైమ్స్:**

సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో సైబరాబాద్ యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ రాత్రిపూట దాడులు నిర్వహించి, వారం రోజుల పాటు నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్‌లో 38 సెక్స్ వర్కర్లతో పాటు ఒక ట్రాన్స్‌జెండర్‌ను అరెస్టు చేశారు. 4కేసుల్లో 11 మంది బాధితులను రక్షించి, 14 మంది నిందితులను అరెస్టు చేశారు. ఒక నిందితుడికి కూకట్ పల్లి ఎంఎం జిల్లా కోర్టు సీనియర్ సివిల్ జడ్జి ద్వారా 3సంవత్సరాల కఠిన జైలు శిక్ష, రూ.300 జరిమానా విధించబడిందని సైబర్ క్రైమ్ డిసిపి ప్రకటనలో పేర్కొన్నారు. అదేవిధంగా సైబరాబాద్ షీటీమ్స్ 167 ఆపరేషన్లు నిర్వహించి, బహిరంగ ప్రదేశాల్లో అసభ్యకరమైన చర్యలకు పాల్పడుతున్న 67 మందిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుందని, 86 కేసుల్లో చిన్న చిన్న కేసులు నమోదు చేసి, మిగిలిన వ్యక్తులకు కౌన్సెలింగ్ ఇచ్చారని పేర్కొన్నారు. షీ టీమ్స్ వివిధ పద్ధతుల ద్వారా మహిళా బాధితుల నుండి 22 ఫిర్యాదులను కూడా స్వీకరించాయని తెలిపారు. కుటుంబ కౌన్సెలింగ్ కేంద్రాలలో భార్యాభర్తల కుటుంబ వివాదాల్లో ఉన్న 29 కుటుంబాలను తిరిగి కలిపేందుకు ప్రయత్నాలు జరిగాయని పేర్కొన్నారు. నివారణ అవగాహన చర్యలలో భాగంగా ప్రత్యేక బృందాలు సైబరాబాద్‌లోని వివిధ ప్రాంతాలలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాయని పేర్కొన్నారు.

# మౌలిక వసతుల కల్పనకు సహకరించాలి



**జోనల్ కమిషనర్ ని కోరిన కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి**

**శేరిలింగంపల్లి, సిటీటైమ్స్:**

గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు కొరకు శనివారం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి జోనల్ కమిషనర్ హేమంత్ భోర్కడే ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. జోనల్ కమిషనర్ హేమంత్ భోర్కడేతో సమావేశమై గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని రాయదుర్గం, ఖజాగుడ కుమ్మరి బస్తీ, నానక్ రామ్ గుడా, కేశవ నగర్, నేతాజీ నగర్, నల్లగండ్ల హుడా కాలనీలలో సీసీ రోడ్లు దెబ్బ తినడం వల్ల చిన్న పాటి వర్షానికి గుంతలలో నీరు నిలిచి స్థానిక ప్రజలు రాకపోకలకు ఇబ్బంది ఎదుర్కొంటున్నారని తక్షణమే నూతన రోడ్లు వేయించాలని అలాగే గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని జనాభా దృశ్య రోడ్డు వెడల్పు కూడా చేయవలసిన అవసరం ఉందని కార్పొరేటర్ జోనల్ కమిషనర్ ని కోరడం జరిగిందన్నారు. గచ్చిబౌలి డివిజన్ విస్తారమైన ప్రాంతం కాబట్టి, ఇక్కడ అన్ని రాష్ట్రాల ప్రజలు నివసిస్తారని, స్థానికుల మౌలిక వసతుల కోసం తగిన నిధులు మంజూరు చేయవలసిందిగా కార్పొరేటర్ జోనల్ కమిషనర్ ను కోరడం జరిగిందన్నారు. దీనికి జోనల్ కమిషనర్ హేమంత్ భోర్కడే సానుకూలంగా స్పందించి ప్రస్తావించిన పనులపై తక్షణమే అంచనా వేసి తగిన నిధుల మంజూరు కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ మాజీ ఉపాధ్యక్షులు తిరుపతి, సీనియర్ నాయకులు రాజు, శ్రీను, గోవిందా తదితరులు పాల్గొన్నారు.

## హోప్ ఫౌండేషన్ 160వ వారం

# అన్నదానం వితరణ



**శేరిలింగంపల్లి, సిటీటైమ్స్:**

హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ సేవలు భేష్ అని, సమాజాన్ని తనవంతుగా కొంత సేవ చేయాలనే మానవత దృక్పథంతో అన్న దానంతో పాటు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వారికి ఈ సందర్భంగా అభినందనలు తెలుపుతున్నట్లు స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా శనివారం నిర్వహించిన 160వ వారం అన్న ప్రసాదం స్థానికులతో కలిసి కొండ విజయ్ కుమార్ వడ్డించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేసి భోజనాలు చేయడం అరుదుగా జరుగుతుందని అన్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం జరగకుండా హోప్ సభ్యులు అన్ని జాగ్రత్తలు తీసుకొని వారికి ఏ లోటు లేకుండా చేసుకోవటం గొప్ప విషయమని తెలిపారు. అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న హోప్ ఫౌండేషన్ చైర్మన్ తో పాటు సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో హోప్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అమృత్ పథకం కింద

# వరంగల్‌కు రూ.874 కోట్లు

**వరంగల్, సిటీ టైమ్స్**

కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి శనివారం వరంగల్‌లో పర్యటించారు. పలు అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. ''వరంగల్ విమానాశ్రయం నిర్మాణ పనులు వేగవంతం చేయాలని నిర్ణయించాం. ఇక్కడి నుంచి ముందుగా ఏటీఆర్ విమానాలు నడపాలని భావిస్తున్నాం. ఆ తర్వాత పౌరుల స్పందన బట్టి మరిన్ని సర్వీసులు నడుపుతాం. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులు కూడా వేగంగా సాగుతున్నాయి. అమృత్ పథకం కింద వరంగల్ జిల్లాకు రూ.874 కోట్లు మంజూరయ్యాయి. కాజీపేట రైల్వేస్టేషన్ ఆధునికీకరణ పనులు త్వరగా పూర్తి చేయాలని చెప్పాం. హృదయ్ పథకం కింద పురాతన ఆలయాల పునరుద్ధరణకు కేంద్రం నిధులు ఇచ్చింది. రామప్ప ఆలయం అభివృద్ధి కోసం కేంద్రం రూ.146 కోట్లు ఖర్చు చేస్తోంది'' అని కిషన్‌రెడ్డి వివరించారు.

సిటీటైమ్స్
www.citytimesnews.com
GENERAL NEWS
epaper.citytimesdaily.com



# సంక్షేమం అభివృద్ధే ప్రభుత్వం లక్ష్యం

## సిసి రోడ్డు శంకుస్థాపన చేసిన పిఎసి చైర్మన్ గాంధీ

**శేరిలింగంపల్లి, సిటీటైమ్స్:**

సంక్షేమం అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ కొనియాడారు. శనివారం కొండాపూర్ డివిజన్ పరిధిలోని బంజారా బస్తీ కాలనీ లో రూ.19.90లక్షల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్డు నిర్మాణం పనులకు కార్పొరేటర్ హమీద్ పటేల్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్న పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల సంక్షేమం శేరిలింగంపల్లి నియోజకవర్గం కాలనీల అభివృద్దే ధ్యేయంగా ప్రజల సౌకర్యార్థం సీసీ రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసుకోవడం జరిగినది అన్నారు. సంక్షేమం అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో శేరిలింగంపల్లి నియోకజకర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని చైర్మన్ గాంధీ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు,మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# పదవీ విరమణ పొందిన పోలీసులకు ఘనంగా వీడ్కోలు



## వీడ్కోలు కార్యక్రమంలో పాల్గొన్న సిపి అవినాష్ మహంతి

**శేరిలింగంపల్లి, సిటీటైమ్స్:**

సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పదవి విరమణ పొందిన పలువురు పోలీసు అధికారులకు సిపి అవినాష్ మహంతి సన్మానం చేసి వీడ్కోలు పలికారు. శనివారం సిపి కార్యాలయ ఆడిటోరియంలో ఇద్దరు పదవీ విరమణ చేసిన ఆర్సీపురం ట్రాఫిక్ ఎస్ఐపి వై రమేశ్, ఐటి కారిడార్ ఉమెన్ ఎస్ఐపి కస్తూరి మాలతి అధికారులను సత్కరించే వీడ్కోలు కార్యక్రమానికి సైబరాబాద్ సీపీ అవినాష్ మొహంతి అధ్యక్షత వహించి అధికారుల విశేష సేవ, పోలీస్ శాఖకు చేసిన వారి కృషిని ప్రశంసించారు. సీపీ పదవీ విరమణ చేసిన అధికారులకు వారి పెన్షన్ పత్రాలను అందజేశారు. వారి కెరీర్ అంతటా వారు చేసిన అచంచలమైన అంకితభావం నిబద్ధతకు కృతజ్ఞతలు తెలిపారు. శాంతిభద్రతలను కాపాడటంలో వారి కీలక పాత్రలను శాఖ వృద్ధి సామర్థ్యం కోసం వారి గణనీయమైన కృషిని ఆయన గుర్తు చేశారు. పదవీ విరమణ తర్వాత జీవితాన్ని సంతృప్తికరంగా కొనసాగించడానికి వారిని ప్రోత్సహిస్తూ, వారి కుటుంబాలపై దృష్టి పెట్టాలని, అభిరుచులను కొనసాగించాలని సమాజ సేవలో పాల్గొనాలని, సమాజానికి తమ అనుభవ సంపదను ఉపయోగించుకోవాలని ఆయన వారికి సూచించారు.

# ప్రిసైడింగ్ అధికారులకు ఒకరోజు ఎన్నికల శిక్షణా కార్యక్రమం

**పాలకుర్తి, (సిటీ టైమ్స్).**

**తెలంగాణలో జరగబోయే రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎన్నికల నిర్వహణ కొరకు ప్రిసైడింగ్ అధికారుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న మండల పరిషత్ పరిపాలన అధికారి వేదవతి మాట్లాడుతూ ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు క్రమశిక్షణతో విధిగా బాధ్యతలు నిర్వహిస్తూ ఎన్నికలను సజావుగా జరపాలని కోరారు సాధారణ ఎన్నికలలో పాలకుర్తి మండలంలో 52845 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోబోతున్నారూ వారి కొరకు మూడవ విడత ఎన్నికలు నిర్వహించబడునని తెలిపారు 38 పోలింగ్ కేంద్రాలలో 336 పోలింగ్ స్టేషన్లను ఎంపిక చేయడమైనది ఈ కార్యక్రమంలో ఎంపీఓ శ్రీనాథ్ రెడ్డి, సూపర్డెంట్ రవీందర్, మాస్టర్ ట్రైనర్స్, ఎన్నికల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.**



# ఆస్తిపన్ను ఎగవేతదారుడిపై వెంటనే చర్యలు తీసుకోవాలి

- **సహకరించిన అధికారులని విచారించాలి**
- **జెడ్సీకి జనం కోసం కసిరెడ్డి భాస్కర్ రెడ్డి ఫిర్యాదు**

**శేరిలింగంపల్లి, సిటీటైమ్స్:**

చందానగర్ సర్కిల్21 పరిధిలో హైవేపై బిల్డర్ మిరియాల రాఘవరావు పెద్ద ఎత్తున ఆస్తి పన్ను ఎగవేతలకు పాల్పడుతూ, దీనికి జిహెచ్ఎంసి ట్యాక్స్ శాఖలోని కొంతమంది అధికారులు సహకరించారని జనం కోసం అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. గురువారం జోనల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసినప్పటికి ఇప్పటివరకు ఎలాంటి చర్యలు లేకపోవడంపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. శనివారం మాట్లాడుతూ... చందానగర్ హైవేపై విజయరాఘవ చాంబర్స్ నిర్మించిన మిరియాల రాఘవరావు గత ఇరువై ఏళ్లకు పైగా లక్షల రూపాయల పన్ను ఎగవేతకు పాల్పడిన వాస్తవాలు జనం కోసం వెలుగులోకి తెచ్చిందని తెలిపారు. దీనికి జిహెచ్ఎంసి సర్కిల్21లోని పలువురు ట్యాక్స్ అధికారులు మౌన సహకారం అందించడమే కారణమని ఆయన ఎత్తిచూపారు. ఇలాంటి అధికారులను వెంటనే బాధ్యతల నుంచి తప్పించి విచారణ జరపాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు. అంతేకాదు... గౌతమినగర్‌లో ఇల్లు నం. 249/1కి నివాస అనుమతులు పొంది, వాణిజ్యపరంగా వ్యాపారాలకు కేటాయించి భారీ అద్దెలు వసూలు చేస్తూ జిహెచ్ఎంసిని మోసం చేస్తున్నట్టు తెలిపారు. మూడు అంతస్తుల భవనం, దాదాపు 7,500 చదరపు అడుగులు ఉండి కూడా కేవలం ₹4,438 మాత్రమే పన్ను కింద చెల్లించటం వెనుక ట్యాక్స్ సెక్షన్ అధికారుల నిర్లక్ష్యం, కుమ్మక్కు స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. పన్ను ఎగవేతకు సహకరించిన ప్రతీ అధికారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జెడ్సీకి జనం కోసం డిమాండ్ చేసింది.

# భగవాన్ శ్రీ సత్య సాయిబాబా సేవలు చిరస్మరణీయం

- **పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ**
- **ఘనంగా సత్య సాయి బాబా 100వ జన్మదిన వేడుక**

**శేరిలింగంపల్లి, సిటీటైమ్స్:**




మానవ సేవ మాధవ సేవ అని బోధించడమే కాకుండా సంపూర్ణంగా నమ్మి విశ్వసించిన సత్య సాయిబాబా ఆలోచనలను, వారు అనుసరించిన విధానాలను ప్రజలకు చేరవేయడానికి మన వంతు బాధ్యతగా కృషి చేయాలని పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. శనివారం మియాపూర్ డివిజన్ పరిధిలోని ప్రశాంత్ నగర్ లో గల భగవాన్ శ్రీ సత్య సాయి మందిర ప్రాంగణం నందు శ్రీ సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి 100 వ జన్మదినం వేడుకలలో భాగంగా జరిగిన మహా నారాయణ సేవ కార్యక్రమంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్న పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ప్రత్యేక పూజలు చేసి ,భక్తులకు అన్న ప్రసాదాలు వడ్డించారు.మానవ రూపంలోని దేవుడు సాయిబాబా శతజయంతి ఉత్సవాల్లో పాల్గొనడం గొప్ప గౌరవంగా ఉంది అని, మహా నారాయణ సేవ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. సత్య సాయిబాబా మన మధ్యన లేకపోయినా వారిచ్చిన స్ఫూర్తి, భావన నిర్వాహకుల అందరిలో కనిపిస్తోంది. కొన్ని సందర్భాల్లో ప్రభుత్వాలు కూడా చేయలేని సేవలను బాబా, వారి ట్రస్టు ద్వారా చేసి చూపించారు. ముఖ్యంగా ప్రతి వారూ చదువుకోవాలని ప్రభుత్వాలతో పోటీ పడి కేజీ టు పీజీ వరకు పేదలకు ఉచితంగా విద్యను అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపారు. విద్య, వైద్య, తాగునీటి సౌకర్యం కల్పించడంలో ఎంతో కృషి చేశారు. జీవితంలో చివరి దశలో మరణం తప్ప వేరే మార్గం లేదని అనుకున్న దశలో ఎంతో మందిని బతికించి దేవుడిగా కొలువబడుతున్నారు అని పిఎసి చైర్మన్ గాంధీ తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్య సాయి సేవా సమితి ట్రస్ట్ సభ్యులు నాయకులు వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్, గణేష్ ముదిరాజు, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, మాధవరం గోపాల్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కైదమ్మకుంటను సుందరంగా తీర్చిదిద్దుతాం

**పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ**

**శేరిలింగంపల్లి, సిటీటైమ్స్:**



కైదమ్మ కుంట చెరువు పునరుద్ధరణతో దశ దిశ మారునని, చెరువును సుజల జలం తో అపురూప దృశ్యకావ్యంగా ఆవిష్కృతంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తామని పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. హాఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని కైదమ్మ కుంట చెరువు సుందరీకరణలో భాగంగా నెక్సస్ కంపెనీ వారి ఫండ్స్ ద్వారా మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా చేపట్టనున్న చెరువు పునర్జీవనంలో భాగంగా సుందరీకరణ పునరుద్ధరణ పనులను ఇరిగేషన్, జలమండలి, ఇంజనీరింగ్ విభాగం అధికారులు సీనియర్ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్ లతో కలిసి పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ శనివారం పరిశీలించారు. కైదమ్మ కుంట చెరువు పునరుద్ధరణ ప్రభుత్వం, పరిశ్రమలు సమాజం మధ్య భాగస్వామ్య ప్రయత్నాలు అర్థవంతమైన పర్యావరణ పురోగతిని ఎలా నడిపించగలదో చెప్పడానికి ఒక శక్తివంతమైన ఉదాహరణగా నిలుస్తుందన్నారు.

నెక్సస్ కంపెనీ సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుందరీకరణ చేపట్టుటకు ముందుకు రావడం చాలా అభినందించదగ్గ విషయం అన్నారు. చెరువు లో మురుగు నీరు కలవకుండా చెరువు చుట్టూ ప్రత్యేకంగా యుజిడిపైప్ లైన్ నిర్మాణము చేపడుతున్నాం అన్నారు. చెరువు చుట్టుపక్కల కాలనీ వాసులు ప్రజలు చెరువును సంరక్షించడంలో ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా సామాజిక బాధ్యత తో సంరక్షించుకోవాలని, చెరువుల పరిరక్షణ లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు డీఈ రాజశేఖర్, ఎఈ గులాం మొయినుద్దీన్, జిహెచ్ఎంసి అధికారులు డీఈ శ్రీదేవి, ఎఈ ప్రతాప్, జలమండలి మేనేజర్ శ్రీహరి, సిఎస్ఆర్ ఐటి సంస్థ ప్రతినిధులు చైతన్య నాయకులు సుదేశ్, సాదిక్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల హక్కుల కోసం పోరుబాట – డిసెంబర్ 3న మహాధర్నా



**హైదరాబాద్, నవంబర్ 29 సిటీ టైమ్స్:**

తెలంగాణలో జర్నలిస్టుల సంక్షేమ పథకాలు పూర్తిగా దెబ్బతిన్నాయనీ, తమ హక్కుల సాధన కోసం పోరాటమే ఏకైక మార్గంగా మారిందనీ టీయూడబ్ల్యూజే రాష్ట్ర నాయకులు రాజేష్, చిన్న పత్రికల సంఘం రాష్ట్ర అధ్యక్షులు యూసుఫ్ బాబు, ప్రధాన కార్యదర్శి అశోక్ తెలిపారు. సమాచార శాఖ కార్యాలయం వద్ద జరగనున్న మహాధర్నా కరపత్రాన్ని ఆవిష్కరించిన అనంతరం వారు మాట్లాడుతూ——ఉమ్మడి రాష్ట్రంలో అమలైన జర్నలిస్టుల సంక్షేమ పథకాలు తెలంగాణలో పూర్తిగా నిలిచిపోయాయని, ప్రభుత్వాల నిర్లక్ష్యం అధికమైందని విమర్శించారు. ఆరోగ్య భద్రత, అక్రిడిటేషన్, సంక్షేమ నిధి, రక్షణ కమిటీలన్నీ ఏళ్లుగా క్రియాశీలంగా లేకపోవడం, చిన్న పత్రికలు ఎదుర్కొంటున్న అప్డేషన్ సమస్యలు, 16 నెలలుగా ప్రకటన బిల్లుల విడుదలలో జాప్యం వంటి అంశాలపై పలుమార్లు వినతిపత్రాలు ఇచ్చినా స్పందన రాకపోవడం తీవ్రంగా ఖండించారు. జర్నలిస్టులకు ఇంటి స్థలాల కేటాయింపు కూడా అమల్లోకి రాకపోవడంతో వేలాది మంది నిరాశలో ఉన్నారని చెప్పారు. ఈ పరిస్థితుల్లో డిసెంబర్ 3న మాసాబ్‌ట్యాంక్‌లోని సమాచార శాఖ కార్యాలయం వద్ద మహాధర్నా నిర్వహిస్తున్నట్టు ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చిన్న పత్రికల సంపాదకులు, జర్నలిస్టులు పెద్ద ఎత్తున ధర్నాలో పాల్గొని తమ న్యాయమైన డిమాండ్లను వినిపించాలని పిలుపునిచ్చారు. సమస్యలు పరిష్కరించకపోతే పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. టీయూడబ్ల్యూజే అధ్యక్షుడు విరహత్ అలీ పిలుపుతో చిన్న, మధ్య తరగతి పత్రికల సంఘం కూడా మహాధర్నాకు మద్దతు ప్రకటించింది. చిన్న పత్రికల సమస్యల పరిష్కారానికి ఇదే ప్రధాన వేదిక అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐజెయూ సభ్యులు మాతంగి దాస్, చిన్న పత్రికల సంఘం రాష్ట్ర కోశాధికారి అజాం ఖాన్, ఇక్బాల్, ఉస్మాన్ రషీద్, బాలకృష్ణ, అహ్మద్ అలీ, మురళి, వెంకటయ్య, అఫ్రోజ్, అమాన్, మోసిన్ అలీ, గౌస్, రియాసత్, ఇలియాజ్, అంజాద్, అన్వార్, శ్రీనివాస్, జాన్ షహీద్, ఖాసీం, ప్రకాష్, అసద్‌తో పాటు ఉర్దూ-తెలుగు-ఇంగ్లీష్ పత్రికల సంపాదకులు పాల్గొన్నారు.

# పెద్దమందడి బిఆర్ఎస్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి గా నామినేషన్ వేసిన ఆత్మకూరు స్వాతి హరికుమార్ రెడ్డి

**పెద్ద మందడి సిటీ టైమ్స్ నవంబర్ 29**

పెద్ద మందడి గ్రామ పంచాయతీ బి ఆర్ ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా ఆత్మకూరు స్వాతి హరికుమార్ లు రెడ్డి శనివారం కార్యకర్తలతో భారీ ఊరేగింపు ర్యాలీతో నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అందజేశారు.వారు మాట్లాడుతూ...ప్రజల సంక్షేమమే మేరకు ప్రతి సమస్యకు అభివృద్ధికి పాటుపడుతానని ప్రజాక్షేత్రంలో ఉంటననీ మీ అందరి ఆశీస్సుల తో పని చేస్తానని అని మీ అమూల్యమైన ఓటు వేసినన్ను గెలిపించాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా రైతు సమన్వయ కర్త జగదీశ్వర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి,ఆత్మకూరు ప్రవీణ్ కుమార్ రెడ్డి,గోవర్ధన్ రెడ్డి,జంగంరమేష్,కొమ్ము విష్ణు,బ్రహ్మయ్య,సింగిరెడ్డి కురుమూర్తి,బాలనాగన్న, శ్రీనివాసరెడ్డి,మోహన్ రెడ్డి, ఆంజనేయులు సాగర్,గొల్ల ఈదన్న,బత్తినిమొగలాలి,పరమేశ్వరి,సుమిత్ర,గొల్ల నాగమ్మ, గ్రామ బిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## 'మంత్రి ఉత్తమ్ ఎందుకు చర్చకు రాలేదు?'

**శేరిలింగంపల్లి, సిటీ టైమ్స్**

హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్ ట్రాన్స్‌ఫర్మేషన్ (హిల్ట్) పాలసీ ప్రతిపక్షాలకు అర్థం కావడం లేదని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారని, అందుకే తాను అసెంబ్లీ సాక్షిగా చర్చ ఏర్పాటు చేసినా మంత్రి ఉత్తమ్ ఎందుకు రాలేదని భాజపా శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. శనివారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఏలేటి మాట్లాడుతూ.. 'హిల్ట్ పాలసీపై చర్చించేందుకు మీడియా పాయింట్ వద్ద శనివారం ఏర్పాట్లు చేశాము. కానీ మంత్రి ఉత్తమ్ చర్చకు రాలేదు. ఈ పాలసీ పారదర్శకమైతే ఎందుకు రాకుండా ఉంటారు? రూ.6.29 లక్షల కోట్ల భూములు రూ. 5వేల కోట్లకే ఎందుకు కట్టబెడుతున్నారు? కోకాపేటలో ఎకరం ధర రూ. 151 కోట్లు పలికింది. మరి పారిశ్రామిక వాడల్లో భూముల ధర ఎకరం రూ. 54 లక్షలు ఎలా ఉంటుంది? హిల్ట్ పాలసీ కాంగ్రెస్ హయాంలో తీసుకున్న నిర్ణయం కాదని, భారత రాష్ట్ర సమితి హయాంలోనే చర్చ జరిగిందని మంత్రి ఉత్తమ్ చెబుతున్నారని, భారత రాష్ట్ర సమితి అవినీతిని కాంగ్రెస్ ఆదర్శంగా తీసుకుని పాలన సాగిస్తుందా?' అని ఏలేటి ప్రశ్నించారు. ఈ పాలసీ కుంభకోణమని రుజువు చేయకపోతే తాను తన పదవికి రాజీనామా చేస్తానని మహేశ్వర్‌రెడ్డి సవాల్ చేశారు.

## శ్రీనివాస ఫార్మ్స్ వ్యవస్థాపకుడు చిట్టూరి జగపతిరావు ఇకలేరు

**శేరిలింగంపల్లి, సిటీ టైమ్స్**



శ్రీనివాస ఫార్మ్స్ వ్యవస్థాపకుడు, గ్రూపు ఛైర్మన్ చిట్టూరి జగపతిరావు (92) ఇక లేరు. వృద్ధాప్య సమస్యలతో శనివారం ఆయన హైదరాబాద్‌లో కన్ను మూశారు. తూర్పుగోదావరి జిల్లా కూళ్ల గ్రామంలో జన్మించిన ఆయన పౌల్ట్రీ రంగ దిగ్గజాల్లో ఒకరిగా పేరు తెచ్చుకున్నారు. 1965లో హైదరాబాద్ శివారు ప్రాంతమైన ఉప్పల్‌లో ఒక చిన్న కోళ్ల ఫారంతో ఆయన తన వ్యాపార ప్రస్థానాన్ని ప్రారంభించారు. పౌల్ట్రీ, ఫీడ్, హ్యాచరీస్ విభాగాల్లో కార్యకలాపాలు సాగించారు. ఎన్నో సవాళ్లను ఎదుర్కొని బహుముఖంగా తన వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించారు. వెంకటేశ్వర హ్యాచరీస్‌లో భాగస్వామిగా ఉన్నారు. నేషనల్ ఎగ్ కో ఆర్డినేషన్ కమిటీ (ఎన్ఈసీసీ) సహ వ్యవస్థాపకుడిగా సేవలు అందించారు. ఎగ్‌బ్యాంకు, అగ్రోకార్పెక్స్, పౌల్ట్రీ డెవలప్‌మెంట్ అండ్ ప్రమోషన్ కౌన్సిల్ (పీడీపీసీ) ఏర్పాటులో క్రియాశీలకమైన పాత్ర పోషించారు. అంతర్జాతీయ ఎగ్ కమిషన్ నుంచి 'ఇంటర్నేషనల్ ఎగ్ పర్సన్ ఆఫ్ ద ఇయర్ 2023' అవార్డు అందుకున్నారు. ఈ అవార్డు పొందిన తొలి ఆసియా వాసిగా ఆయనకు గుర్తింపు లభించింది. జగపతిరావు మృతిపై పౌల్ట్రీ పరిశ్రమ ప్రతినిధులతో పాటు ఇతర రంగాలకు చెందిన వ్యాపారవేత్తలు, రాజకీయ ప్రముఖులు విచారం వ్యక్తం చేశారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, తెలంగాణ రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి, పొన్నాల లక్ష్మయ్య, సుజనా చౌదరి, డి.సురేష్‌బాబు, చుక్కపల్లి సురేష్... తదితర ప్రముఖులు జగపతిరావు పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. హైదరాబాద్‌లోని మహాప్రస్థానంలో ఆయన అంత్యక్రియలు జరిగాయి.

## జిల్లా వ్యాప్తంగా ముమ్మర తనిఖీలలో 11 లక్షల 50 వేలు నగదు స్వాధీనం జిల్లా ఎస్పీ సునిత రెడ్డి

- వాహన తనిఖీలలో 11 లక్షల 50 వేల అనుమానాస్పద నగదు స్వాధీనం
- ఎన్నికల సమయంలో 50వేల కంటే ఎక్కువ నగదు తీసుకెళ్తే సీజ్
- గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల దృష్ట్యా జిల్లా పోలీసులు విస్తృత తనిఖీలు
- ఎన్నికల సమయంలో నగదు,మద్యం,విలువైన వస్తువుల అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా

**వనపర్తి క్రైమ్ సిటీ టైమ్స్ నవంబర్ 29**

శనివారం రోజు గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా పోలీసులు ముమ్మర తనిఖీలు నిర్వహిస్తూ, వాహనాల తనిఖీల్లో అనుమానాస్పదంగా తీసుకెళ్తున్న 11,50,000/నగదును స్వాధీనం చేసుకుని సీజ్ చేశారని ఎస్పీ తెలిపారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... జిల్లాలో ఎన్నికల ప్రక్రియను శాంతియుతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పోలీసులు అత్యంత కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నామని ప్రజాస్వామ్యాన్ని డబ్బుతో ప్రభావితం చేసే ఏ ప్రయత్నాన్నీ సహించమని ఎన్నికల సమయంలో ఎవరూ ₹50,000 కంటే ఎక్కువ నగదును తమతో తీసుకెళ్లరాదని అంతకంటే ఎక్కువ నగదు మోహిస్తే దాని మూలం, గమ్యం స్పష్టమైన ఆధారాలతో నిరూపించాలని. లేదంటే ఆ మొత్తాన్ని తక్షణమే స్వాధీనం చేసి, ఎన్నికల నియమావళి ప్రకారం చట్టపరమైన చర్యలు చేపడతామని జిల్లా అంతటా కఠిన తనిఖీలు కొనసాగుతున్న నేపథ్యంలో, అవసరం లేకుండా భారీ నగదు మోయడం పూర్తిగా నిషేధితం. అనుమానాస్పద నగదు ఎన్నికల ప్రక్రియను ప్రభావితం చేయడానికి చేసిన ప్రయత్నంగా పరిగణిస్తామని ఎస్పీ తెలిపారు జిల్లా ప్రజలకు, ఓటర్లు ఎన్నికల సమయంలో ఎవరైనా అనుమానాస్పదంగా డబ్బు పంపిణీ, రవాణా, ప్రలోభాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండి. మీ సమాచారాన్ని గోప్యంగా ఉంచి తక్షణ చర్యలు తీసుకుంటాం. శాంతియుత-పారదర్శక ఎన్నికలకు ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని ఎస్పీ అన్నారు





## రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజలకు మెరుగైన సేవలు

### మేడ్చల్ జిల్లా డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్

- మున్సిపల్ నిధులతో శామీర్ పేటలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన
- అంచనా వ్యయం రు. 55లక్షల50వేలు

**సిటీ టైమ్స్ -శామీర్ పేట :**



సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తుందని మేడ్చల్ డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. శనివారం తూంకుంట మున్సిపల్ పరిధిలోని శామీర్‌పేట్‌లో మున్సిపల్ నిధులు రూ.55 లక్షల 50 వేల అంచనా వ్యయంతో చేపట్టనున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం పనులకు మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ ,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ శామీర్‌పేటలో పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని మున్సిపల్ నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణ పనులను భూమిపూజ చేశామని తెలిపారు. ఈ నిర్మాణం పనులు వేగంగా పూర్తి చేసే దిశగా చర్యలు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తామని అన్నారు. తూంకుంట మున్సిపల్ వ్యాప్తంగా మౌలిక వసతులు, అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేస్తామని ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు మహమ్మద్ ముజీబ్ బుద్దీన్ ,జిల్లా ఆర్టీఏ మెంబర్,తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి ,మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్, మూడు చింతలపల్లి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్, అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు తుంకి రమేష్, కట్ట మైసమ్మ దేవాలయం చైర్మన్ మేకల మహేందర్ యాదవ్, జిల్లా కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి బాల్ రాజు గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తుంకి బిక్షపతి, మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు యాష్కీ శంకర్ గౌడ్, విలాసాగర్ అశోక్, మాజీ సర్పంచ్ బత్తుల కిషోర్ యాదవ్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు మేకల ఆంజనేయులు, దప్పు సాయిబాబా, వంగ రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మొదటి విడత పోలింగ్ మండలాల్లో నామినేషన్ల స్క్రూటినీ ఏర్పాట్లు సిద్ధం చేసుకోండి

- డిసెంబర్ 1న అన్ని మండలాల్లో ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం...
- పోలింగ్ సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేసుకోండి...
- పోలింగ్ ముందురోజు డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ ఏర్పాట్లు పకడ్బందీగా చేసుకోవాలి...
- ఓటర్ స్లిప్పులు ప్రతి ఓటరుకు సకాలంలో అందించేందుకు చర్యలు తీసుకోవాలి....
- జిల్లా కలెక్టర్, ఎన్నికల అధారిటీ ఆదర్శ్ సురభి...

**వనపర్తి బ్యూరో సిటి టైమ్స్ నవంబర్ 29**






గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లు నిర్లక్ష్యానికి తావు లేకుండా పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లాలోని తహసిల్దారులు ఎంపీడీవోలతో గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దిశా నిర్దేశం చేశారు.మొదటి విడతలో ఎన్నికలు జరగనున్న ఐదు మండలాలకు సంబంధించి నామినేషన్ల పరిశీలనకు ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని సూచించారు. డిసెంబర్ ఒకటో తేదీన అన్ని మండలాల్లో ప్రిసైడింగ్ అధికారులకు ఓటింగ్ నిర్వహణపై శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయాలని అందుకు అవసరమైన స్థలం, కంప్యూటర్లు, మౌలిక వసతులు సిద్ధం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా డిసెంబర్ 4వ తేదీన ఓ.పి ఓ లకు శిక్షణ కార్యక్రమం ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఎన్నికల నిర్వహణలో పాల్గొని సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ కు అవసరమైన ఫారం 14, ఫారం 17 శిక్షణ రోజు ఇచ్చే విధంగా చూడాలని సూచించారు. మొదటి విడతలో జరిగే ఎన్నికలకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ డిసెంబర్ 8వ తేదీన, రెండవ విడత వారికి డిసెంబర్ 12, మూడవ విడతకు డిసెంబర్ 14వ తేదీన సంబంధిత మండల అభివృద్ధి అధికారి కార్యాలయాల్లో నిర్వహించడం జరుగుతుందని, అందుకు అవసరమైన ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ పోల్ అయ్యాక వాటిని స్ట్రాంగ్ రూమ్ లో భద్రం చేసి పోలీస్ కాపలా ఉండే విధంగా ఎతేసుకోవాలని సూచించారు. పోలింగ్ ముందురోజు బ్యాలెట్ బాక్సులు, మెటీరియల్ పోలింగ్ స్టేషన్లకు పంపించే విధంగా మండల కేంద్రాల్లో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలు మండల స్థాయిలో ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. నామినేషన్ ఉపసంహరణ చేసుకునే అభ్యర్థుల నుంచి అనెక్సర్ 1 లో సంతకం తీసుకోవాలని, ఒకవేళ ఒక్కరే అభ్యర్థి పోటీలో మిగిలితే అభ్యర్థి నుండి అనెక్సర్ 2 తీసుకోవాలని సూచించారు. ఓటరుకు సకాలంలో ఓటర్ స్లిప్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలని, డబుల్ ఓటర్లు, చనిపోయిన ఓటర్ల జాబితా సిద్ధం చేసి ప్రిసైడింగ్ అధికారికి ముందుగానే అందించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, ఆర్డీఓ సుబ్రహ్మణ్యం, డిపిఓ తరుణ్ చక్రవర్తి, డివిజనల్ పంచాయతీ అధికారి రఘుపతి రెడ్డి, పిడి డిఆర్డిఓ ఉమాదేవి, డిప్యూటీ సీఈవో రామ మహేశ్వర్ రెడ్డి, ఎలక్షన్ సూపరిండెంట్ మదన్ మోహన్, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓ లు తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్ర సమస్యల పరిష్కారానికి మేయర్ బస్తీ బాట

- ఉదయ నగర్, ప్రేమ్ నగర్, శ్రీ రామ్ నగర్, సింగడి కుంట లలో మేయర్ పర్యటన
- ప్రజలతో మమేకం. సమస్యలపై ఆరా
- రూ.8 కోట్లతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణంకు శంకుస్థాపన
- బస్తీలలో పెండింగ్ సమస్యల సత్వర పరిష్కారానికి అధికారులకు మేయర్ ఆదేశం



**బంజారహిల్స్, నవంబర్ 29,(సిటీ టైమ్స్):**

క్షేత్ర సమస్యల గుర్తింపు, సత్వర పరిష్కారమే లక్ష్యంగా శనివారం ఉదయం మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తాను ప్రాతినిధ్యం వహిస్తున్న బంజారాహిల్స్ డివిజన్ లో బస్తీ బాట చేపట్టారు బంజారాహిల్స్ డివిజన్ లోని ఉదయ నగర్ బస్తీ,రోడ్డు నంబర్ 13, ప్రేమ్ నగర్, శ్రీ రామ్ నగర్, సింగడి కుంట లలో అధికారులతో కలిసి విస్తృతంగా పర్యటించారు. స్థానికులతో మాట్లాడారు. వారి సమస్యలను మేయర్ అడిగి తెలుసుకున్నారు. బస్తీల లో పెండింగ్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

**బస్తీ బాట సందర్భంగా**

రూ.8 కోట్లతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణంకు మేయర్ గద్వాల్ విజయలక్ష్మి శంకుస్థాపన చేశారు. పనులను వెంటనే ప్రారంభించి సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. మేయర్ స్వయంగా తమ బస్తీలలో పర్యటించి సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేయడం పట్ల బస్తీ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## త్వరలో జర్నలిస్టుల సంఘాలతో సమావేశం నిర్వహిస్తాం

### టీడబ్ల్యూజేఎఫ్‌కు మంత్రి పొంగులేటి హామీ

**శేరిలింగంపల్లి, సిటీ టైమ్స్**

త్వరలో జర్నలిస్టుల సంఘాలతో సమావేశం నిర్వహించి సమస్యలన్నీ పరిష్కరిస్తామని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) అడ్‌హాక్ కమిటీకి రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. పాత్రికేయుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సంఘం నేతలు శనివారం సచివాలయంలో మంత్రిని కలిసి వినతిపత్రం అందజేశారు. తమకు అక్రిడిటేషన్లు ఇవ్వాలని, ప్రభుత్వోద్యోగుల తరహాలో హెల్త్ స్కీమ్ అమలు చేయాలని, ఇళ్ల స్థలాల విషయంలో కొత్త విధానాన్ని తేవాలని నేతలు కోరారు. మృతి చెందిన పాత్రికేయులకు రూ.20 లక్షల పరిహారం చెలించాలని, మహిళా జర్నలిస్టులకు రాత్రిపూట రవాణా సౌకర్యం కల్పించాలని, ఇతర రాష్ట్రాల్లో మాదిరిగా పదవీ విరమణ పొందిన పాత్రికేయులకు పింఛను విధానం అమలు చేయాలని విన్నవించారు. దీనికి స్పందించిన మంత్రి త్వరలో అన్ని సంఘాలతో సమావేశం నిర్వహిస్తానని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో అడ్‌హాక్ కమిటీ కన్వీనర్ పి.రాంచందర్, ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య, ఉపాధ్యక్షులు బి.రాజశేఖర్, పి.రాధిక, గుడిగ రఘు, హెచ్‌యూజే అధ్యక్షుడు బి.అరుణ కుమార్ తదితరులున్నారు.



**పుష్పాభిషేకాన్ని విజయవంతం చేయాలి..**

ఎస్సీ రిజర్వేషన్ పోరాట సమితి బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో డిసెంబరు 6న నిర్వహించే పుష్పాభిషేక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. సచివాలయంలో శనివారం పిడమర్తి రవి ఆధ్వర్యంలో చేపట్టనున్న పుష్పాభిషేక కార్యక్రమ కరపత్రాన్ని మంత్రి విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. అంబేద్కర్ వర్ధంతి రోజు 125 అడుగుల ఆయన విగ్రహంపై హెలికాప్టర్ ద్వారా పుష్పాభిషేకం చేయనున్నట్లు.. ఈ కార్యక్రమానికి ప్రజలు పెద్దసంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు.

# కుమార్తె అన్నప్రాశన రోజే గుండెపోటుతో తండ్రి మృతి

**సత్తుపల్లి: సిటీ టైమ్స్**

కుమార్తె అన్నప్రాశన రోజునే.. ఆ చిన్నారి తండ్రి గుండెపోటుతో మృతి చెందాడు. ఈ ఘటన సత్తుపల్లిలో జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం కంతనపల్లి గ్రామానికి చెందిన పల్లబోయిన హన్మంతరావు (44) సత్తుపల్లి మండలం గంగారం 15వ ప్రత్యేక పోలీస్ బెటాలియన్‌లో కానిస్టేబుల్‌గా పని చేస్తున్నారు. భార్య విజయ, కుటుంబ సభ్యులతో సత్తుపల్లిలోని వెంకటేశ్వర టాకీస్ రోడ్డులో నివాసం ఉంటున్నారు. శుక్రవారం తమ చిన్నారికి అన్నప్రాశన వేడుకలను ఏపీలోని ద్వారకాతిరుమలలో సందడిగా నిర్వహించారు. కుటుంబమంతా సంతోషంగా వేడుకల్లో పాల్గొన్నారు. అదే రోజు రాత్రి ఇంటి నుంచి బయటకు వచ్చిన హన్మంతరావు రోడ్డు పక్కన ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. దీంతో కుటుంబ సభ్యులు ఆయన్ను హుటాహుటిన స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించగా అప్పటికే గుండెపోటుతో మృతి చెందినట్లు వైద్యులు నిర్ధరించారు. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ టి. శ్రీహరి తెలిపారు.



# ముగిసిన మొదటి విడత ఎన్నికల నామినేషన్లు

**డెస్క్, సిటీ టైమ్స్**

**పంచాయతీ ఎన్నికలు మొదటి దశకు సంబంధించి నామినేషన్ల గడువు శనివారం సాయంత్రం ముగిసింది. మొదటి విడతలో 4,236 గ్రామపంచాయతీలు, 37,440 వార్డుల్లో నామినేషన్లు స్వీకరించారు. ఆదివారం నామినేషన్ల పరిశీలన, చెల్లుబాటు అయిన నామినేషన్ల వివరాలు వెల్లడించనున్నారు. సోమవారం అప్పీళ్ల స్వీకరణ, డిసెంబరు 2న అప్పీళ్ల పరిష్కారం ఉంటుంది.**

**డిసెంబరు 3న నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియనుంది. అదే రోజు పోటీలో ఉన్న అభ్యర్థుల వివరాలు వెల్లడిస్తారు. వచ్చే నెల 11న పోలింగ్, ఓట్ల లెక్కింపు, ఉపసర్పంచి ఎన్నిక ఉంటుందని అధికారులు తెలిపారు. రేపటి నుంచి డిసెంబరు 2 వరకు రెండో విడత ఎన్నికల నామినేషన్లు స్వీకరించనున్నారు. రెండో విడతలో 193 మండలాల్లోని 4,333 పంచాయతీలు, 38,350 వార్డుల్లో ఎన్నికలు జరగనున్నాయి.**





# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలి

- టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి
- ఆయా గ్రామాల నుంచి కాంగ్రెస్ లోకి భారీగా చేరికలు

**మహబూబాబాద్ జిల్లా (తొర్రూర్ )సిటీ టైమ్స్ నవంబర్ 30:-**

స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలిస్తేనే గ్రామాల్లో అభివృద్ధి జరుగుతుందని టిపిసిసి ఉపాధ్యక్షురాలు,పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు. మండలంలోని వెల్లికట్ట గ్రామానికి చెందిన టిఆర్ఎస్ గ్రామ ప్రధాన కార్యదర్శి బందు రవి, మాజీ ప్రధాన కార్యదర్శి యాకయ్యతో పాటు 10మంది బిఆర్ఎస్ నాయకులు,గోపల గిరి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ధర్మారపు యాకయ్య, బిజెపి గ్రామ పార్టీ అధ్యక్షుడు ధర్మారపు వెంకన్న, మాజీ వార్డు సభ్యులు ధర్మారపు మహేష్, ధర్మారపు నరేష్, యాకూబ్ పాషా, మహిళ నాయకురాలు ధర్మారపు విజయ, అనూష, హచ్చు తండా గ్రామానికి చెందిన టిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఉపసర్పంచ్ బానోత్ బిక్షపతి లతోపాటు 100మందికి పైగా బీఆర్ఎస్ నాయకులు హస్తం గూటికి చేరారు.చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో అభివృద్ధి మరింత పరుగులు పెట్టాలంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలనే ఉద్దేశంతో పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ లో చేరడం స్వాగతించదగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత 23 నెలల్లో చేపట్టిన అభివృద్ధి పనులే పంచాయతీ ఎన్నికల్లో తమకు అంతులేని బలాన్ని ఇస్తాయని అన్నారు. శాసనసభ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను మాత్రమే కాకుండా చెప్పని అనేక అంశాలను ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితమే బీఆర్ఎస్ పతనానికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ మద్దతుతో పోటీ చేసేందుకు అభ్యర్థులు దొరకని పరిస్థితి ఏర్పడిందన్నారు.పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతుదారులు అఖండ విజయం సాధిస్తారని తెలిపారు. అంకిత కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకు అంకిత భావంతో కృషి చేయాలని, గ్రామాలను అభివృద్ధి పరచుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి ముత్తినేని సోమేశ్వరరావు,కాంగ్రెస్ సీనియర్ ఎన్ ప్రవీణ్ రావు, గంజి విజయపాల్ రెడ్డి, ఆయా గ్రామ అధ్యక్షుడు దేవేందర్ రాజు, బానోత్ శ్రీనివాస్ నాయక్, చింతకుంట లక్ష్మణ్,నాయకులు ఎక్కటి పెద్ద నాగిరెడ్డి,వాసు రెడ్డి, మహబూబ్ రెడ్డి,కర్ర కరుణాకర్ రెడ్డి,దేశగాని బిక్షపతి,వీరమనేని రమేష్,బానోత్ వీరన్న నాయక్,అమర్ సింగ్, పాండ్యా,బుజ్జమ్మ,పెద్ద వీరన్న, బాలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ధాన్యాన్ని రోడ్లపై కాకుండా కళ్ళల్లోనే ఆరబెట్టుకోవాలి





- తేమశాతం వచ్చిన వెంటనే ట్యాగ్ చేసి రైస్ మిల్లులకు పంపాలి...
- ధాన్యం రవణలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సరిపోయినన్ని వాహనాలను ట్రాన్స్ పోర్ట్ ఏజెన్సీలు సమకూర్చాలి...

**వనపర్తి బ్యూరో సిటి టైమ్స్ నవంబర్ 29**

రైతులు ధాన్యాన్ని రోడ్లపై కాకుండా కల్లాల్లోనే ఆరబెట్టుకోవాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్య నాయక్ సూచించారు. ఆత్మకూరు మండలంలోని జూరాల, దేవరపల్లి గ్రామాల పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు రోడ్లపై ధాన్యం నిల్వ ఉంచడం పట్ల కేంద్రం నిర్వాహకులపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ధాన్యాన్ని రోడ్లపై కాకుండా కల్లాల్లోనే ఆరబెట్టుకోవాలని సూచించారు. తేమ శాతం వచ్చిన వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేసి, తక్షణమే ట్యాగ్ చేసిన రైస్ మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం దేవరపల్లి పీఏసీఎస్ (PACS) కేంద్రాన్ని సందర్శించి అక్కడ ఉన్న రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం రవాణాలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, అవసరమైన మేరకు వాహనాలను పంపించాలని ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్లను ఆదేశించారు.తేమ శాతం వచ్చిన వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేసి, తక్షణమే ట్యాగ్ చేసిన రైస్ మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. చివరగా ఆత్మకూరు మండలంలోని శ్రీ బాలాజీ ఇండస్ట్రీస్ (రైస్ మిల్లు) ను సందర్శించి, పీపీసీ కేంద్రాల నుండి వస్తున్న ధాన్యం దిగుమతి, రవాణా తీరును పరిశీలించారు. ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.

# సేవా కార్యక్రమాలకు చేయూతనందించాలి

**మహబూబాబాద్ జిల్లా (తొర్రూర్ )సిటీ టైమ్స్ నవంబర్ 30**

:సామాజిక సేవా కార్యక్రమాలకు చేయూతనందించాలని లయన్స్ క్లబ్ జిఎల్ టి కోఆర్డినేటర్ డాక్టర్ వేలూరు శారద అన్నారు. సేవా తరుణి అధ్యక్షురాలు తుమ్మూరు శ్రీదేవి రెడ్డి ఆధ్వర్యంలో శనివారం లయన్స్ క్లబ్ జోన్ చైర్ పర్సన్ వజినపల్లి దీప,అనిల్ కుమార్ దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా దంపతుల సహకారంతో డివిజన్ కేంద్రంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 130 మంది విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్నులు, స్కేలు పంపిణీ చేశారు.కస్తూర్బా పాఠశాలలో సాంస్కృతిక నృత్య ప్రదర్శన పొందుతున్న ఆరుగురు విద్యార్థినీలకు రూ. 6 వేల విలువగల పట్టు చీరలను పంపిణీ చేశారు. వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ డాక్టర్ రాజేందర్ రెడ్డి తో కలిసి అన్న ప్రసాద వితరణ చేపట్టారు.లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు వినాయక ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో కస్తూరిబా గాంధీ పాఠశాలలో విద్యార్థినీల ఆరోగ్య పరీక్షల కోసం రూ.5 వేల విలువగల పరికరాలను అందజేశారు. ఈ సందర్భంగా శారద మాట్లాడుతూ సేవా తరుణి ఆధ్వర్యంలో అద్భుతమైన సేవలను అధ్యక్షురాలు తుమ్మూరు శ్రీదేవిరెడ్డి నేతృత్వంలో కార్యవర్గ ప్రతినిధులంతా నిర్వహిస్తున్న తీరు ప్రశంసనీయమన్నారు. వివాహ వార్షికోత్సవం సందర్భంగా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ సేవాతరుని ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు విస్తృతంగా చేపడుతున్నామని, దానికి స్థానికులు చేయూతనందిస్తున్నారని తెలిపారు. ప్రజా సేవ చేసే వారికి స్థానికులు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ దామెర సరేష్, క్యాబినెట్ నెంబర్ డాక్టర్ నాగవాణి, కోశాధికారి వేముల మంజుల, ప్రతినిధులు తల్లాడ హీరదర్, బిజ్జాల సోమయ్య,రేపూరి శ్రీనివాస్, ధరావత్ విమల,రేణుక దేవి,చలువాది సత్యనారాయణ,అనుపమ వంశీ ఉమారెడ్డి,వినయ్, మౌనిక, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



# బసవపున్నయ్యను టీడబ్ల్యూజేఎఫ్ జనరల్ సెక్రటరీగా పరిగణించొద్దు:మామిడి సోమయ్య

- టీడబ్ల్యూజేఎఫ్ నుంచి అతనిని తొలగించాం
- ప్రభుత్వానికి, అధికారులకు టీడబ్ల్యూజేఎఫ్ నేతల ఫిర్యాదు

**ఉప్పల్ సిటీ టైమ్స్ నవంబర్ 29**



తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) నుంచి తొలగించబడిన బసవపున్నయ్యను ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శిగా పరిగణించవద్దని పలువురు టీడబ్ల్యూజేఎఫ్ వ్యవస్థాపక సభ్యులు ప్రభుత్వానికి, అధికారులకు విజ్ఞప్తి చేశారు.

బసవపున్నయ్యను ఇటీవల సంఘం నుంచి శాశ్వతంగా తొలగించామని, అయినప్పటికీ అతను ఇంకా తాను ప్రధానకార్యదర్శినని చెప్పుకుంటున్నాడని ఆరోపించారు. ఈ మేరకు శనివారం ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ కన్వీనర్ మామిడి సోమయ్య, ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం, ఫెడరేషన్ కన్వీనింగ్ కమిటీ కోకన్వీనర్లు వల్లాల జగన్, బండి విజయ్ కుమార్, తన్నీరు శ్రీనివాస్ తదితరులు రాష్ట్ర కార్మిక శాఖ కమీషనర్ కు, సంయుక్త కమీషనర్, రాష్ట్ర సమాచార పౌరసంబధాల శాఖ కమీషనర్ లకు, మీడియా అకాడెమీ కార్యదర్శి లకు ఫిర్యాదు పత్రాలను అందజేశారు. తమ సంఘానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉన్న బసవపున్నయ్య చాలా రోజులుగా పలు అవకతవకలు,అక్రమాలకు సంఘం నియమ నిబంధనలకు వ్యతిరేకంగా చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడుతున్నందున ఈనెల 15న రాష్ట్ర విస్తృత స్థాయి కార్యవర్గ,కౌన్సిల్ సమావేశంలో అతనిని సంఘం నుండి తొలగించడం జరిగిందని చెప్పారు. సంఘం బైలా ప్రకారం రెండు సంవత్సరాలకు ఒకసారి రాష్ట్ర మహాసభ (జనరల్ బాడీ మీటింగ్), ఎన్నికలు జరగాల్సి ఉండగా, రాష్ట్ర కమిటీ కాలపరిమితి ముగిసిపోయి ఏడాది కావస్తున్నప్పటికి జనరల్ బాడీ మీటింగ్ పెట్టకుండా, ఎన్నికలు జరపకుండా జనరల్ సెక్రటరీ జాప్యం చేశారని, రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేయాలని రాష్ట్ర అధ్యక్షుడు ఐదారు నెలలుగా జనరల్ సెక్రటరీకి చాలా సార్లు చెప్పినప్పటికీ అతను పట్టించుకో లేదని అన్నారు. చివరికి గత సెప్టెంబర్ 22న జనరల్ సెక్రటరీకి అధ్యక్షుడు లిఖిత పూర్వక నోటీస్ పంపారని, ఆ నోటీసుకి జనరల్ సెక్రటరీ నుంచి ఎటువంటి సమాధానం రాలేదని, తిరిగి అక్టోబర్ 23న మరో లిఖిత పూర్వక నోటీసు పంపడం జరిగిందని, దానికి కూడా అతని నుంచి ఎలాంటి సమాధానం రాలేదని, చివరరగా నవంబర్ 6న మూడోసారి లిఖిత పూర్వక నోటీసు పంపానని,అయినా అతను మొండికేయడంతో నవంబర్ 12న లీగల్ నోటీస్ పంపడం జరిగిందని తెలిపారు. పదేళ్లు జనరల్ సెక్రటరీగా కొనసాగిన బసవపున్నయ్య పూర్తిగా సంఘం వ్యతిరేక చర్యలకు పాల్పడడమే కాకుండా గత పదేళ్లుగా సంఘం ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన లెక్కలు చూపకుండా తప్పించుకునే ప్రయత్నం చేశారని వారు ఆరోపించారు. అందుకే అతనిపై క్రమశిక్షణ చర్యల కింద అతనిని సంఘం నుంచి శాశ్వతంగా తొలగించడం జరిగిందని, అదే విధంగా రాష్ట్ర కమిటీ కాలపరిమితి ముగిసినందున రాష్ట్ర కమిటీని పూర్తిగా రద్దు చేసి, రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. బసవపున్నయ్యకు టీడబ్ల్యూజే ఎఫ్ సంఘంతో ఎటువంటి సంబంధం లేదని, అతనిని ప్రధాన కార్యదర్శిగా గానీ, సంఘం సభ్యుడిగా గానీ పరిగణించవద్దని వారు ప్రభుత్వాన్ని, అధికారులను కోరారు.

# రేవంత్ సన్నిహితుడే సర్పంచిగా

**నాగర్‌కర్నూలు, సిటీ టైమ్స్**

సీఎం రేవంత్‌రెడ్డి స్వగ్రామమైన కొండారెడ్డిపల్లిలో సర్పంచి పదవి ఏకగ్రీవమైంది. గ్రామస్థులంతా మల్లెపాకుల వెంకటయ్యను సర్పంచిగా ఎన్నుకున్నట్లు తెలుస్తోంది. ఈమేరకు సీఎం రేవంత్ రెడ్డి సోదరుడు కొండల్ రెడ్డి ట్వీట్ చేశారు. ‘‘ఎటువంటి పోటీ లేదు. శత్రుత్వం లేదు. మా ప్రజలంతా నమ్మకంతో ఐకమత్యంగా ఏకతాటిపైకి వచ్చారు. ఇది మా గ్రామ ఐక్యతా స్ఫూర్తిని చాటుతోంది’’ అని తెలిపారు. పంచాయతీ ఎన్నికలకు సంబంధించి శనివారం నాటికి మొదటి దశ నామినేషన్ల గడువు ముగిసిన విషయం తెలిసిందే.

**సీఎం ప్రోత్సాహంతోనే ..**

సీఎం రేవంత్ రెడ్డి కటుంబానికి వెంకటయ్య అత్యంత సన్నిహితంగా ఉండేవారు. సర్పంచి ఎస్సీ రిజర్వ్‌డ్ కావడంతో హోంగార్డు ఉన్న ఆయన రాజీనామా చేసి నామినేషన్ వేశారు. సీఎం ప్రోత్సాహంతో గ్రామస్థులంతా ఏకతాటిపైకి వచ్చి మల్లెపాకుల వెంకటయ్యను ఏకగ్రీవంగా ఎంపిక చేసి గ్రామస్థులతో ర్యాలీగా వెళ్లి ఒక్కరితోనే నామినేషన్ వేయించారు. గ్రామంలో 10 వార్డులు ఉండగా అభ్యర్థులు ఒక్కొక్కరే నామినేషన్లు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధికి తన వంతు సహకరించి రాష్ట్రంలోనే కొండారెడ్డిపల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయ కమిషన్ సభ్యుడు కేవీఎన్ రెడ్డి అడుగుజాడల్లో నడిచినందుకే తనకు ఈ పదవి దక్కిందని చెప్పారు. వారితో పాటు గ్రామస్థులకు ఎంతో రుణపడి ఉంటానని వెల్లడించారు.

# జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్ కు పాలకుర్తి విద్యార్థులు

**పాలకుర్తి, (సిటీ టైమ్స్).**

**పాలకుర్తి మండల కేంద్రంలోని కార్మెల్ కాన్వెంట్ హై స్కూల్ విద్యార్థులు జనగామ లో జరిగిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ లో ప్రధమ, ద్వితీయ స్థానాలను గెలుచుకున్నారు. ఈ పోటీలలో పాల్గొన్న, ఈ కీర్తి ఎనిమిదవ తరగతి విద్యార్థిని ప్రథమ బహుమతి గెలుచుకున్నారు. ద్వితీయ బహుమతి, కే శరణ్య తొమ్మిదో తరగతి విద్యార్థిని గెలుచుకున్నారు. జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు అదనపు కలెక్టర్ పింకీస్ గోయల్ చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి టీచర్ వంశీ, రజిత మేడం, హరి సార్, మరియు బావని టీచర్ పాల్గొన్నారు.**



సిటీ టైమ్స్

www.citytimesnews.com

GENERAL NEWS

epaper.citytimesdaily.com

# అనారోగ్యంతో మృతి చెందిన "చిట్టి" సుధాకర్

**వాకర్స్.. టిఆర్ఎస్ నేతల సంతాపం**

**హుజురాబాద్ నవంబర్ 30 సిటీ టైమ్స్ ప్రత్యేక ప్రతినిధి**



అనేక సంవత్సరాలుగా చిట్టి వ్యాపారం చేస్తూ.. ఈ వ్యాపారంలో ఏ ఒక్కరికి నష్టం జరగకుండా చూస్తూ అనేకమంది అభిమానానికి పాత్రుడైన బండారి సుధాకర్ అలియాస్ చిట్టి సుధాకర్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం సాయంత్రం హుజురాబాద్ కాకతీయ కాలనీలో గల తన నివాసంలో మృతి చెందినట్లు మిత్రులు తెలిపారు. ఎల్కతుర్తి మండలం జగన్నాధపూర్ గ్రామానికి చెందిన చికెన్ సెంటర్ వ్యాపారి శ్రీనివాసరెడ్డి తో ఆయనకు నిత్య సంబంధాలు ఉన్నాయి. తాను ఒక మంచి మిత్రుడిని.. కుటుంబ సభ్యుడిని కోల్పోయినట్లు శ్రీనివాస్ రెడ్డి విషయం తెలియగానే కన్నీటి పర్యంతమవుతూ పేర్కొన్నారు. సుధాకర్ మరణ వార్త తెలియగానే సన్నిహితులు.. కుటుంబ సభ్యులు... బంధువులు పెద్ద సంఖ్యలో ఆయన నివాసానికి చేరుకొని సంతాపం వ్యక్తం చేశారు. కాకతీయ కాలనీలో ఆయనకు మంచి పేరు ఉండడంతో అనేకమంది ఆనమరణ వార్తను జీర్ణించుకోలేకపోయారు. సుధాకర్ కు భార్య సునీతతో పాటు ఒక కుమారుడు.. కుమార్తె ఉన్నారు. మాజీ జెడ్పిటిసి తోట రాజేంద్రప్రసాద్... ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్.. కొలిపాక శ్రీనివాస్.. తాళ్లపల్లి శ్రీనివాస్... భీమగోనీ సురేష్.. మేకల రాజిరెడ్డి.. చిట్టి కుమార్ తదితరులు ఆయన కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.

# బి అర్ ఎస్ హయంలో 90%పూర్తి అయిన పాలమూరు రంగ రెడ్డి ప్రాజెక్టు ను పడవు పెట్టిన కాంగ్రెస్...

- చరిత్రలో మరిచిపోలేని రోజు దీక్షా దివాస్....
- బి. సిలను కామారెడ్డి డిక్లరేషన్ సాక్షిగా మోసం చేసింది.
- కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికల్లో నామ రూపాలు లేకుండా చేస్తాము...
- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆరోపణలు ఆక్షేపాన నియం...
- మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**వనపర్తి బ్యూరో సిటీ టైమ్స్ నవంబర్ 29**

తెలంగాణ ఉద్యమం చరిత్ర లో మర్చిపోలేని రోజు దీక్షా దివాస్ అని తెలంగాణ జాతిని ఏకం చేసిన కె.సి.ఆర్.దీక్షా అని భావితరాలకు చరిత్ర తెలవాలని దీక్షా దివాస్ కార్యక్రమం ను ఘనంగా నిర్వహించడం జరిగిందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. దీక్షా దివాస్ కార్యక్రమం ను శనివారం జిల్లా కేంద్రం లోని రాజీవ్ చౌరస్తా లో జిల్లా, పట్టణ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా మాజీ మంత్రి మాట్లాడుతూ... ప్రపంచ ఉద్యమాల చరిత్రలో సువర్ణ అధ్యాయం దీక్ష దివాస్ అని రాజ్యాంగ బద్ధంగా , ప్రజాస్వామ్యబద్ధంగా సాగిన ఉద్యమమని అయన గుర్తు చేశారు. హింస ద్వారా కాకుండా అహింస ద్వారా రాష్ట్రాన్ని సాధించిన ఘనత కె.సి.ఆర్ కే దక్కిందన్నారు. కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్గౌడ్ సంస్కారహీనగా కె.సి.ఆర్ ఉద్యమం డూప్లికేట్ అనడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నమ్మన్నారు. తెలంగాణ ప్రక్రియ మొదలుపెడుతామని కాంగ్రెస్ మోసం చేసిందని పొత్తు పెట్టుకొని చంద్రబాబు మోసం చేశారని కె.సి.ఆర్ 2009లో ఉద్యోగ గర్జన 3లక్షల మందితో బ్రహ్మాండంగా నిర్వహించారన్నారు . 2009లో కె.సి.ఆర్ సచ్చోడో తెలంగాన వచ్చాడో తెలాలని ఆమరణ దీక్ష ప్రారంభించారని దానితో విద్యార్థి ఉద్యమం ఉదృతంగా జరిగిందని కె.సి.ఆర్ దీక్షతో 36పార్టీలు తెలంగాణకు మద్దతు తెలిపారని అయన గుర్తు చేశారు. మాట ఇచ్చిన కాంగ్రెస్,అభ్యంతరం లేని బి.జె.పి ని ఒప్పించేందుకు 36పార్టీలను ఏకతాటిపైకి తెచ్చింది కె.సి.ఆర్ అని 36పార్టీల మద్దతు లేఖలు ఇచ్చిన కాంగ్రెస్ వాయిదాలు వేసిందని అప్పుడు మొదలైంది 11రోజుల దీక్షా దివాస్ కె.సి.ఆర్ చేపట్టారన్నారు .2013వరకు ధూమ్ ధామ్ ,సకలజనుల సమ్మెలు,రాజీనామాలతో ఒత్తిడి తెచ్చి తెలంగాణ సమాజాని ఏకం చేసి 2014లో శ్రీ కృష్ణ కమిటీ ముందు ప్రజెంటేషన్ ఇవ్వడం జరిగిందని 2014లో కె.సి.ఆర్ నాయకత్వములో సిద్ధించిందన్నారు. జూబ్లీహిల్స్ గెలిచి సంకలు గుద్దుతున్న కాంగ్రెస్ పార్టీని స్థానిక సంస్థల ఎన్నికల్లో మట్టి కరిపిస్తామని రాష్ట్రాన్ని అవగాహన లేని వారు పాలిస్తున్నారని ప్రశ్నిస్తే కేసులు పెడుతూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టించి మా చిత్తశుద్ధిని బలహీన పరుచలేరన్నారు. ఈ రాష్ట్రాన్ని పరోక్షంగా ఆంధ్రా నాయకులు ఎలుతున్నారని సాగు నీటి దోచుకోవడానికి కుట్రలు పన్నుతున్నారని 90శాతం పూర్తి అయిన పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును కాంగ్రెస్ పడావు పెట్టారని వెంటనే పాలమూరు, రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేయాలని అయన డిమాండ్ చేశారు. బి. సిలను కామారెడ్డి డిక్లరేషన్ సాక్షిగా మోసం చేసిందని 42 శాతం రిజర్వేషన్లు మూలకు వేసి 17శాతానికి తెచ్చి బి. సిలను నట్టేట ముంచిందని, నమ్మకద్రోహం చేసిన కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని అయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, పట్టణ పార్టీ అధ్యక్షులు రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు





# తెలుగుతల్లి "సాక్షి"గా "కెసిఆర్ పాలనకోసం మళ్లీ ఎదురుచూస్తున్న "ప్రజానీకం?"

**పాలనచేతకాక "రెండేళ్లకే" చేతులెత్తేసిన కాంగ్రెస్ సర్కార్!**

- **ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిన రేవంత్ ప్రభుత్వం**
- **ఏ క్షణం ఎన్నికలు జరిగినను**
- **అధికారం బిఆర్ఎస్ పార్టీదే?**
- **"దీక్షాదివస్"సభలో బిఆర్ఎస్ అగ్రనేతల వెల్లడి!**

**హుజురాబాద్ నవంబర్ 30**
**సిటీ టైమ్స్ ప్రత్యేక ప్రతినిధి**



రాష్ట్రంలో ఇప్పటికిప్పుడు శాసనసభ ఎన్నికలు జరిగినట్లయితే కెసిఆర్ నేతృత్వంలోని భారత రాష్ట్ర సమితి భారీ మెజారిటీతో అధికారంలోకి రావడం ఖాయమని... రాష్ట్ర ప్రజలు మళ్లీ కెసిఆర్ పరిపాలన కోసం ఎదురుచూస్తున్నారని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు.. మాజీ ప్రజా ప్రతినిధులు వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తికాకముందే ప్రజా విశ్వసాన్ని కోల్పోయిందని... ఎన్నికలలో ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానాన్ని అమలు చేసే ధైర్యం లేక... ప్రజలకు జవాబు చెప్పలేక ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉన్నందువల్లనే పథకాల అమలులో జాప్యం జరుగుతున్నదని కాంగ్రెస్ మంత్రులు ఎమ్మెల్యేలు పరోక్షంగా పేర్కొనుచుండడం వారి దిగజారుడు తనానికి నిదర్శనమని టీఆర్ఎస్ నాయకులు విమర్శలు గుప్పించారు. భారత రాష్ట్ర సమితి నేతృత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా శనివారం దీక్ష దివ స్ కార్యక్రమాలు పెద్ద ఎత్తున జరిగాయి. నక్కలగుట్ట సమీపంలోని ప్రజాకవి స్వర్గీయ కాళోజి నారాయణ చౌరస్తాలో శనివారం మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు దీక్ష దివస్ కార్యక్రమం పెద్ద ఎత్తున జరిగింది. హనుమకొండ వరంగల్ జిల్లాల నుండి టిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు... మాజీ శాసనసభ్యులు.. మాజీ ఎమ్మెల్సీలు.. మాజీ రాజ్యసభ సభ్యులు.. మాజీ పార్లమెంటు సభ్యులు.. మహిళ మాజీ ప్రజా ప్రతినిధులు.. సీనియర్ నాయకులు.. కార్యకర్తలు ఈ దీక్ష దివస్ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొనడంతో కార్యక్రమం అందరి దృష్టిని ఆకర్షించింది. మాజీ మంత్రివర్యులు... మాజీ రాజ్యసభ సభ్యులైన కెప్టెన్ లక్ష్మీకాంతరావు... మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి ఈ సందర్భంగా మాట్లాడుతూ రెండు సంవత్సరాల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన మోసపూరితమైన హామీలను విశ్వసించి ఆ పార్టీకి అధికారం అప్పగించి మోసపోయామని..రాష్ట్రంలో ఏ ఒక్క వర్గం కూడా సంతృప్తికరంగా లేదని ఆరోపించారు. భారత దేశ చరిత్రలో మలిదశ తెలంగాణ ఉద్యమం ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయిందని.. మూడున్నర కోట్ల మంది తెలంగాణ ప్రజలు కేసీఆర్ వెంట ఉద్యమంలో పాల్గొనడంతో చేసేది లేక కేంద్రం తప్పనిసరి పరిస్థితులలో ప్రత్యేక రాష్ట్ర ప్రకటన చేసిన ఆనాటి సంఘటనను కెప్టెన్ లక్ష్మీకాంతరావు.. మధుసూదనాచార్యులు ఈ కార్యక్రమంలో గుర్తు చేశారు. తాను చావనైనా చస్తాను గాని ఉద్యమాన్ని విరమించేది లేదని... ఎన్ని నిర్బంధాలు విధించినప్పటికీ.. ఎన్ని ఆంక్షలు పెట్టినప్పటికిని ప్రజల అండదండలతో తుది వరకు పోరాటం చేస్తానని అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఉద్యమ సమయంలో తరచుగా చేసిన ప్రకటనలు ఆనాటి ఢిల్లీ పాలకులలో రేపినట్లు తెలిపారు. ప్రజాస్వామ్య యుతంగా.. గాంధీజీ సిద్ధాంతాలకు కట్టుబడి ప్రత్యేక తెలంగాణ సాధన కోసం ఆనాడు తాము చేస్తున్న ఉద్యమాన్ని అణగదొక్కడంలో భాగంగా కరీంనగర్ జిల్లా మానకొండూరు సరిహద్దులలో కేసీఆర్ ను అప్పటి పాలకులు అరెస్టు చేసి ఖమ్మం జిల్లాలో నిర్బంధించారని.. కెసిఆర్ తో పాటు తనను కూడా అరెస్టు చేస్తే నేను కూడా జైలు జీవితం గడిపిన విషయాన్ని ఈ సందర్భంగా లక్ష్మీ కాంతరావు గుర్తు చేశారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత దశాబ్దల తరబడిగా అనగదొక్కబడిన రాష్ట్రాన్ని అభివృద్ధి పరంగా గాడిన పెట్టే విషయంలో కెసిఆర్ నేతృత్వంలోని భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం పదేళ్ల పాటు అవిశ్రాంతంగా పనిచేయడం ద్వారా ప్రజల మన్నలను అందుకున్న విషయాన్ని కెప్టెన్ తో పాటు మధుసూదనరావు గుర్తు చేశారు. సాగు తాగునీటి రంగాలను... విద్యా వైద్య రంగాలను... మెరుగుపరచడం జరిగిందని... కాలేశ్వరం వంటి బృహత్తరమైన ప్రాజెక్టును సకాలంలో పూర్తి చేయడం ద్వారా అన్నదాతల కలలను తమ ప్రభుత్వం సహకారం చేసిందని.. అలాగే విద్య వైద్య రంగాలను పూర్తిగా ప్రక్షాళన చేసి దేశానికి తలమానికంగా ఆ రంగాలలో తీర్చిదిద్దడం జరిగిందని.. గ్రామీణ ప్రాంతాలను.. గ్రామపంచాయతీలను తీర్చిదిద్దన తీరు ప్రజలు ప్రశంసలు అందుకున్నదని వారు తెలిపారు. కెసిఆర్ పదేళ్ల పాలనలో ఏ రంగాన్ని చూసినను ఆ రంగం అభివృద్ధిలో దూసుకుపోయిందని... కేంద్రం దేశస్థాయిలో ప్రకటించే అవార్డులలో దాదాపు 80 శాతం అవార్డులను కెసిఆర్ ప్రభుత్వమే కైవసం చేసుకున్నది అంటే తమ ప్రభుత్వం పనితీరు ఏ విధంగా ఉన్నదో అర్థం చేసుకోవచ్చని వారి పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధాల పునాదుల మీద ఆధారపడి ముందుకు సాగుతున్నదని.. మంత్రుల మధ్య.. శాసనసభ్యుల మధ్య సమన్వయం ఉండడం లేదని.. పార్లమెంటు సభ్యులు రాష్ట్ర సమస్యలను పార్లమెంటులో ప్రస్తావించడానికి భయపడుతున్నారని.. ముఖ్యమంత్రి తన అధికారం ఎప్పుడూ చేజారి పోతుందోనని భయపడుతున్నట్లు కెప్టెన్ లక్ష్మీకాంతరావు.. మధుసూదనాచార్యులు ఆరోపించారు. తెలంగాణ పల్లెలలో నేడు నైరాశ్యం నెలకొన్నదని... ప్రజా ప్రతినిధులు లేక... నిధులు లేక గ్రామీణ ప్రాంతాలు అస్తవ్యస్తంగా తయారయ్యాయని.. బీసీల రిజర్వేషన్ల పేరుతో స్థానిక సంస్థల ఎన్నికలను సకాలంలో జరిపించకుండా నెలల తరబడి కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేయడం వల్ల గ్రామాలలో అనుశ్చిత పరిస్థితి ఏర్పడిందని వారు ఆరోపించారు. భారత రాష్ట్ర సమితికి చెందిన మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్... ఒడిదల సతీష్ బాబు.. చల్లా ధర్మారెడ్డి తదితరులు మాట్లాడుతూ దీక్ష దివస్ కార్యక్రమం భారత రాష్ట్ర సమితి పార్టీకి ప్రాణప్రదమైనదని... రాష్ట్రంలో మళ్లీ తమ పార్టీ అధికారంలోకి రావడానికి ఎంతో సమయం లేదని.. ప్రజలు అసెంబ్లీ ఎన్నికల కోసం ఆత్రుతగా ఎదురు చూస్తున్నారని వారు తెలిపారు. సర్పంచ్ ఎన్నికలు త్వరలోనే ముగుస్తాయని... ఆ తర్వాత జరిగే కౌన్సిలర్ల... జడ్పిటిసిల... ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని టిఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించుకోవలసిన బాధ్యత మనందరి మీద ఉందని... గ్రామీణ ప్రాంతాలలో గులాబీ పార్టీ నేతలు సర్పంచులుగా ఉన్నట్లయితే పల్లెలలో పట్టు లభిస్తుందని... స్థానిక సంస్థల ఫలితాలు ఆ తర్వాత జరగబోయే శాసనసభ ఎన్నికల మీద అధిక ప్రభావం చూపుతోందనే విషయాన్ని మరచిపోవద్దని సతీష్ బాబు.. చల్లా ధర్మారెడ్డి.. వినయ్ భాస్కర్ పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. అత్యంత కీలకమైన స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ప్రతి నిమిషాన్ని.. ప్రతి గంటను.. ప్రతిరోజును టిఆర్ఎస్ అభ్యర్థుల విజయం కోసం కేటాయించాలని వారు కోరారు.కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఏ ఒక్క హామీని ఇంతవరకు సమర్థవంతంగా అమలు చేయని విషయాన్ని గడపగడపకు వెళ్లి ప్రజలకు వివరించాలని ఈ సందర్భంగా వారు పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. గత అసెంబ్లీ ఎన్నికలలో ఓటమి చెందినప్పటికీ నేటికీ కూడా తెలంగాణ రాష్ట్రంలో గల 119 అసెంబ్లీ నియోజకవర్గాలలో కాంగ్రెస్ కంటే స్థానికంగా భారత రాష్ట్ర సమితి చాలా పటిష్టంగా ఉందని..మన పార్టీకి ఉన్నంత కార్యకర్తలు నెట్ వర్క్ కాంగ్రెస్ పార్టీకి లేనే లేదన్న విషయాన్ని ప్రతి టిఆర్ఎస్ కార్యకర్త గుర్తుంచుకోవాలని సతీష్ బాబు కోరారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినను టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని.. అందువల్ల అపోహలను.. నిరాశ నిస్పృహలను పక్కనపెట్టి పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనాలని... కాంగ్రెస్ పార్టీ మోసపూరిత చర్యలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించాలని... ఈ విధంగా కష్టపడిన ప్రతి కార్యకర్తకు కేసిఆర్ ప్రభుత్వం మళ్ళీ అధికారంలోకి రాగానే తగిన గుర్తింపు లభిస్తుందని... ఆ దిశగా రాష్ట్ర పార్టీ కీలక నిర్ణయం తీసుకోబోతున్నదని సతీష్ బాబు.. చల్లా ధర్మారెడ్డి గుర్తు చేశారు. ముఖ్యంగా రాష్ట్రంలో అన్నదాతలు... నిరుద్యోగులు... ఉద్యోగులు... మహిళలు ప్రభుత్వంపై విపరీతమైన కోపంగా ఉన్నారని.. హామీల అమలులో జాప్యం చేస్తుండడాన్ని ఈ వర్గాలు జీర్ణించుకోలేకపోతున్నాయని.. రాబోయే రోజులలో నెల వచ్చేసరికి మొదటి వారంలో ఈ ప్రభుత్వం ఉద్యోగులకు జీతం ఇచ్చేపరిస్థితి కూడా అనుమానమేనని వారు పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి.. భారత రాష్ట్ర సమితి అధ్యక్షులైన కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఖమ్మం జైలులో నిర్బంధించబడి 16 సంవత్సరాలు కావస్తున్నదని.. ఆనాటి పరిస్థితులను రాష్ట్ర ప్రజలకు మరో వారు గుర్తు చేయడంలో భాగంగా ప్రతి సంవత్సరం నవంబర్ 29వ తేదీన దీక్ష దివస్ కార్యక్రమాన్ని భారత రాష్ట్ర సమితి రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాలలో ప్రజల..కార్యకర్తల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విషయాన్ని సతీష్ బాబు ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు.. సీనియర్ నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొనడం.. కళాకారులు ఆలపించిన పాటలతో కార్యక్రమం చివరి వరకు ఆకట్టుకునే రీతిలో జరిగింది.

**సదస్సులో కెప్టెన్ కు అభినందనల వెల్లువ!**

సింగపురం సోదరులతో.. మరి ముఖ్యంగా మాజీ మిలటరీ మ్యాన్.. మాజీ మంత్రి.. మాజీ రాజ్యసభ సభ్యులైన కెప్టెన్ లక్ష్మీకాంతరావుతో భారత రాష్ట్ర సమితి అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు కు అనుబంధ గురించి... వారి ఇంట్లోనే టిఆర్ఎస్ పార్టీ పురుడు పోసుకోవడం... ఒకానొక దశలో ప్రజల తీర్పు వ్యతిరేకంగా రావడంతో తాను అస్త్ర సన్యాసం చేస్తానంటూ సిద్ధమైన కేసీఆర్ ను కెప్టెన్ లక్ష్మీకాంత రావు చివరి నిమిషంలో ఆయన నిర్ణయాన్ని అడ్డుకోవడం వంటి అంశాలను గుర్తు చేస్తూ.. వాటిని దీక్షా దివస్ సందర్భంగా ప్రస్తావిస్తూ శనివారం "సిటీ టైమ్స్"పత్రిక ఉద్యమమే ఊపిరిగా కెసిఆర్ వెన్నంటే నడుస్తూ కొనసాగిన కెప్టెన్ ప్రస్థానం శీర్షికతో ప్రచురించిన కథనంపై ఈరోజు దీక్ష దివస్ సదస్సులో ప్రత్యేక చర్చ జరిగింది. కెసిఆర్ కు... మీకు మధ్య గల ఎంతటి అనుబంధం ఉన్నదో కళ్ళకు కట్టినట్లుగా "సిటీ టైమ్స్"తన కథనంలో పేర్కొనడం ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో.. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఆసక్తికర చర్చకు దారి తీసినట్లు కెప్టెన్ లక్ష్మీకాంతరావుతో టిఆర్ఎస్ అగ్ర నేతలు చల్లా ధర్మారెడ్డి.. వినయ్ భాస్కర్.. మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి.. పార్టీ సీనియర్ నేతలు నాగుర్ల వెంకన్న.. మర్రి యాదవ రెడ్డి... లింగంపల్లి కిషన్ రావు తదితరులు కెప్టెన్ తో ఈ విషయాన్ని ప్రస్తావించారు. అంతేకాకుండా కెప్టెన్ జీవిత చరిత్రను స్పృశిస్తూనే... మరోవైపు తెలంగాణ ఉద్యమంలో ఆయన పాత్ర గురించి... కెసిఆర్ వెంట ఉద్యమంలో పాల్గొన్న ఆయన ప్రస్థానం గురించి.. కెసిఆర్ తో కలిసి ఖమ్మం జైలులో గడిపిన రోజుల గురించి సిటీ టైమ్స్ ప్రచురించిన కథనంతో కూడిన వార్తను కలర్ ఫుల్ పేజీలతో ముద్రించి (జిరాక్స్) కార్యకర్తలకు అందజేయడం కొసమెరుపుగా చెప్పుకోవచ్చు. ఈ సందర్భంగా కెప్టెన్ లక్ష్మీకాంతరావు.. మాజీ ఎమ్మెల్యే సతీష్ బాబు.. యువ కిశోరం ఇంద్రనీల్ బాబు తదితరులు కెప్టెన్ గురించి ప్రత్యేక కథనం ప్రచురించిన సిటీ టైమ్స్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# సింగాపురం సోదరుల కుటుంబంలో విషాదం

- **అనారోగ్యంతో తుది శ్వాస విడిచిన డాక్టర్ సులోచన**
- **ఆమె డాక్టర్ విశ్వనాథ్ రావు సతీమణి**

**హుజురాబాద్ నవంబర్ 30 సిటీ టైమ్స్ ప్రత్యేక ప్రతినిధి**



సింగాపురం సోదరుల కుటుంబంలో విషాదం అలుముకుంది. దశాబ్దాల నుండి కాజీపేట కేంద్రంగా వైద్య సేవలు అందిస్తున్న స్వర్గీయ డాక్టర్ ఒడితల విశ్వనాధరావు సతీమణి డాక్టర్ సులోచన (75) అనారోగ్యంతో యశోద ఆసుపత్రిలో కొంతకాలంగా చికిత్స పొందుతూ శనివారం సాయంత్రం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. హుజరాబాద్ మండలం పరిధిలోని సింగపూర్ గ్రామానికి చెందిన రాజేశ్వర రావు.. కెప్టెన్ లక్ష్మీకాంతరావు సోదరుడే విశ్వనాథరావు అనే విషయం తెలిసే ఉంటుంది. వృత్తిరీత్యా ఆయన కొన్ని దశాబ్దాల క్రితమే ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని కాజీపేటలో స్థిరపడ్డారు. ఉమ్మడి వరంగల్ కరీంనగర్ జిల్లాలలోనే కాకుండా హైదరాబాద్ వరకు కూడా విశ్వనాధరావుకు మంచి పరిచయాలు ఉండడమే కాకుండా అంతకుమించి స్థాయిలో పేరు ప్రఖ్యాతలను కూడా సంపాదించుకున్నారు. నాలుగున్నర దశాబ్దాల పాటు వైద్య వృత్తిలో కొనసాగుతూ ప్రజా వైద్యునిగా విశ్వనాథరావు గుర్తింపును పొందారు. ఆయన పేరు చెప్పగానే రవి నర్సింగ్ హోమ్ గుర్తుకు వస్తుంటుంది. 2018 లో డాక్టర్ విశ్వనాథ రావు అనారోగ్యంతో మృతి చెందిన విషయం గుర్తుండే ఉంటుంది. ఆయన సతీమణి డాక్టర్ సులోచన అనారోగ్యంతో నేడు మరణించడంతో సింగపూర్ కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. విశ్వనాధ రావు కుమార్తె డాక్టర్ లలిత అమెరికాలో ఉంటున్నది. తల్లి మరణ వార్త తెలియగానే ఆమె అమెరికా నుండి బయలుదేరిందని.. బహుశా ఆదివారం రాత్రి వరకు ఆమె హనుమకొండకు చేరుకునే అవకాశం ఉందని.. అందువల్ల సోమవారం అంత్యక్రియలు నిర్వహిస్తామని కుటుంబ సభ్యులు తెలిపారు. డాక్టర్ సులోచన పార్థివదేహం కాజీపేటలోని నివాసానికి ఆదివారం సాయంత్రం చేరుకునే అవకాశం ఉంది. కుమార్తె డాక్టర్ లలిత అమెరికాలో స్థిరపడగా... విశ్వనాథరావు సులోచన కుమారుడైన డాక్టర్ పవన్ కుమార్ హనుమకొండలో ప్రముఖ రేడియాలజిస్ట్ గా ప్రజలకు తల వంతు సేవలను అందిస్తున్నారు. వారి కోడలు డాక్టర్ సుస్మిత నేత్ర వైద్యురాలిగా పనిచేస్తోంది. కథ ఈరోజు అనారోగ్యంతో మృతి చెందిన డాక్టర్ సులోచన గతంలో వరంగల్ కాకతీయ యూనివర్సిటీలో జువాలజీ అధ్యాపకురానిగా పనిచేసే పదవి విరమణ పొందినట్లు తెలిసింది. ఆమె ఆకస్మిక అభివృద్ధి పట్ల మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ లక్ష్మీకాంతరావు.. ఆయన సతీమణి సరోజినీ దేవి.. మాజీ శాసనసభ్యులు సతీష్ బాబు... హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వోడితెల ప్రణవ్ బాబు... కిషన్ రావు.. శ్రీనివాసరావు.. ఇంద్రనీల్ బాబు.. కరీంనగర్ జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులైన జీవి రామకృష్ణారావు... అంబుజా గ్యాస్ ఏజెన్సీస్ అధినేత పాములవర్తి మదన్మోహన్ రావు.. ఇతర కుటుంబ సభ్యులు బంధువులు శ్రేయోభిలాషులు.. వరంగల్ కరీంనగర్ హనుమకొండ కాజీపేట హైదరాబాద్ ప్రాంతాలకు చెందిన అనేకమంది డాక్టర్లు సులోచన మృతి పట్ల సంతాప వ్యక్తం చేశారు. విశ్వనాథరావుతో. డాక్టర్ సులోచనతో... అలాగే వారి కుటుంబ సభ్యులతో తమకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా వారందరు గుర్తు చేసుకున్నారు.

# మాది నరదిష్టి అయితే ఇక్కడ నీకు ఆస్తులెందుకు?

**జడ్చర్ల, సిటీ టైమ్స్**

ఏపీ డిప్యూటీ సీఎం మీద పవన్ కల్యాణ్ పై జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.తెలంగాణ వాళ్ల నరదిష్టి తగిలింది అని మాట్లాడినందుకు ఇక్కడి ప్రజలకు వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజలది నరదిష్టి అయితే... హైదరాబాద్ లో ఉన్న ఆస్తులను అమ్ముకొని విజయవాడ వెళ్ళిపో అంటూ సీరియస్ అయ్యారు. "తెలంగాణ వాళ్ళ నర దిష్టి తగిలినందుకే కోనసీమ జిల్లాలోని కొబ్బరి చెట్లు మొండెం లేకుండా అయ్యాయని పవన్ కళ్యాణ్ అన్నాడు. పవన్ కళ్యాణ్ ఆంధ్రాకి డిప్యూటీ సీఎం, కానీ ఉండేది, బిజినెస్ చేసుకునేది తెలంగాణలో. నిజంగా తెలంగాణ వాళ్ళకి నర దిష్టి, ఒకరు బాగు పడొద్దు అనేది ఉంటే ఆంధ్రా వాళ్ళు ఇక్కడ బిజినెస్ చేసుకుంటారా...? ఇరిగేషన్, కన్స్ట్రక్షన్ అన్నిట్లో ఆంధ్రా వాళ్ళు ఉన్నారు అయినా ఒక్క మాట మేము అంటున్నామా...? నేను కూడా పవన్ కళ్యాణ్ అభిమానినే కానీ తప్పు మాట్లాడాడు కాబట్టి తప్పే" అని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి వ్యాఖ్యానించారు.

"పవన్ కళ్యాణ్ సినిమా ఫ్లాప్ అయినా కూడా ప్రొడ్యూసర్ బ్రతకాలని రూ.800 టికెట్ రేట్ ఉన్నా నేను పోయి చూశా. మాది నర దిష్టి అయితే హైదరాబాద్‌లో ఎందుకు ఆస్తులు కొంటున్నావు.. ఇక్కడ అన్ని అమ్ముకొని పోయి విజయవాడలో ఉండు. పవన్ కళ్యాణ్ తప్పు మాట్లాడాడు.. కాబట్టి క్షమాపణలు చెప్పాలి" అని అనిరుధ్ రెడ్డి డిమాండ్ చేశారు. "పవన్ కళ్యాణ్ నువ్వు 70 ఏళ్లు అయినా సీఎం కాలేవు. నిన్ను ప్యాకేజ్ స్టార్ అంటారు, దమ్ముంటే టీడీపీని వదిలి ఒంటరిగా పోటీ చెయ్యి. ఏపీలో నీకు సింగిల్ గా పోటీ చేసే దమ్ము లేక పొత్తు పెట్టుకున్నావ్. ఏపీపై అంత ప్రేమ ఉంటే హైదరాబాద్ లో ఎందుకుంటున్నావు..? అంటూ అనిరుధ్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు.





Printed, Published and Owned by **B.PRAMOD KUMAR**, B258, Phase1, Vanasthalipuram, Hyderabad 70. Printed at Garuda Printers, Plot No.91, Sri Ramnagar Colony, Kharmanghat, Hyderabad500035, Telangana. Published at H.No. B258, Phase1, Vanasthalipuram, Hyderabad500070, Telangana. Editor : **N.Ramakrishna Reddy**, email: citytimestd@gmail.com, **RNI: APTEL/2001/5896**